# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూలై 14, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- IV నంబరు -- 5

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 23

## WEDNESDAY, THE 14th JULY, 2004

**12 L.A. I (II) S. VOL-- IV No. - 5**

**23 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

**( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పదిహేడవ రోజు )**

**బుధవారము, జూలై 14, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**14-7-2004**

**విషయ సూచిక**


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
2. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XXXI (31) - పంచాయతీరాజ్

అభ్యర్థన నెం . XVII (17) - పురపాలన, పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం . XXXII (32) - గ్రామీణాభివృద్ధి

( ప్రతిపాదించబడినవి)

----------

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

కర్నూలు జిల్లా, గడివేముల మండలానికి నీటిని సరఫరా చేయకపోవుట

LAQ NO. 141(306)

Sri Erasu Pratap Reddy (Athmakur)- Will the Miniter for Major Irrigation be pleased to state:

a) Whether it is a fact that non-supply of water from K.C.Canal has resulted in the loss of standing crop in 7500 acres in Gadivemula Mandal of Kurnool District;
b) Whether there is any proposal to pay compensation to those ryots; and
c) If so, when it will be paid?

**SRI PONNALA LAKSHMAIAH (MINISTER FOR MAJOR IRRIGATION):**

a) No Sir.
b) Does not arise.
c) Does not arise.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు కర్నూలు జిల్లాలో కె.సి. కెనాల్ కింద 7,500 ఎకరాల పంట నష్టపోయిందా అంటే లేదంటున్నారు. గత రబీ సీజనులో కె.సి. కెనాల్‌కి నీళ్లిస్తామని ఆరు తడి పంటలు వేసుకుంటే ఇస్తామని అన్నారు. ప్యాడీ, కాటన్ అయితే ఇవ్వలేమని, రెండు మూడు తడులు గ్యారంటీగా ఇస్తామని అన్నారు. జవార్, సన్‌ఫ్లవర్ వేసుకుంటే తప్పకుండా నీళ్లిస్తామని అన్నారు. అందువల్ల కెసి కెనాల్ తుడిచెర్ల ఛానల్ కింద గడివేముల, పెదరాయి, కరిమద్దుల, తిరుపాడు, కోటమర్తి, చింతుకూరు వంటి గ్రామాలలో ఉన్న రైతులు జవార్, సన్‌ఫ్లవర్ క్రాప్పు వేసుకోవడం జరిగింది. ఒక్క తడి నీరిచ్చి వుంటే పంట చేతికి వచ్చేది. మొత్తం రెండు తడులకు ఒకసారి ఇచ్చారు. తర్వాత స్టాప్ చేశారు. ఎందుకు స్టాప్ చేశారో తెలియదు. ఒక్క తడి నీరివ్వడం వల్ల టెయిలెండ్ గ్రామాలకు నీరు అందక, చేతికి రావాల్సిన కోట్లాది రూపాయల పంటే కాక, ఆఖరుకి పశుగ్రాసానికి కూడా పనికిరాని మాట వాస్తవమా అని అడిగితే సత్యదూరమైన సమాచారం ఇస్తున్నారు. ఆ రోజు ఎమ్మార్వో గారిని, ఎ.డి.గారిని తీసుకుపోవడం, ఇన్‌స్పెక్ట్ చేయడం జరిగింది. చేశాక 7,500 ఎకరాలు నష్టపోయిందని కలెక్టరు గారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. తర్వాత డైరెక్టరు గారిని నష్టపరిహారం అడగడం జరిగింది. గతంలో ఉన్న మంత్రులకు చెప్పాము. నీరు లేక పంట నష్టపోయిందని చెప్పాము. అప్పటి ముఖ్యమంత్రి గారు పంట నష్టపోతే ఒక్క ఫోను కొట్టండి, మిమ్మల్ని మేము ఆదుకుంటామని అన్నారు. మా జిల్లా మంత్రులకు చెప్పడం జరిగింది. రైతులను ఆదుకోలేదు. అవి 7,500 ఎకరాలు. గత నాలుగు సంవత్సరాల నుంచి కరువు. నీళ్లు ఇస్తామని నీళ్లు ఇవ్వకపోవడం వల్ల అటు చెంపదెబ్బ, ఇటు గోడ దెబ్బ తగిలాయి. నీళ్లు ఇవ్వకపోతే ఒకటే నష్టం వచ్చేది. ఏమీ వెయ్యకుండా ఉండేవాళ్లం. నీళ్లు ఇస్తామని చెప్పడం వల్ల ఎరువులు వేసుకుని, రెండు రకాలుగా నష్టపోయాము. సీజను ఇప్పుడు స్టార్టు అవుతోంది కాబట్టి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ మినిస్టరు గారు స్పందిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మీ నారాయణ : గడివేముల మండలంలో చిందుకూరు ఛానల్ ద్వారా 1410 ఎకరాలు, కె.ఇ. ఛానల్ ద్వారా 2300 ఎకరాలు, పడమటూరు ఛానల్ ద్వారా 1500 ఎకరాలు మొత్తం 5,213 ఎకరాలకు రెండు వెట్టింగ్స్ ద్వారా నీరివ్వడం జరిగింది. మొత్తం 12,483 ఎకరాలలో ఇవి 5,213 ఎకరాలు. ఒక వెట్టింగ్ అంటున్నారు గౌరవ సభ్యులు. రెండు వెట్టింగ్స్ ద్వారా ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం నీటి లభ్యత లేనందు వల్ల మొదట్లోనే ప్రభుత్వం ప్రకటించింది, ఐ.డి. క్రాప్పుకి రెండు వెట్టింగ్స్ వరకే ఇస్తామని. దాదాపు 300 క్యూసెక్కు ఈ రీచ్‌లలో ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఈ కార్యక్రమం చేసింది. అదే విధంగా, కె.సి. కెనాల్ మోడర్నయిజేషను జరుగుతున్న సమయంలో ఇక్కడ సి.ఎన్.ఎస్. సాయిల్ (cohesive non-spilling soil) కెనాల్‌లో వేస్తారు. అది ఒక సీజనులో వేశాక 2వ సీజనులో లైనింగు అవుతుంది. మొదట వేసినపుడు కొంత వాటర్ సరైన క్వాంటిటీలో పోవడం జరగ లేదు. This is a part of the co-ordination problem. అంతేగాని, ఇవ్వకూడదని ప్రభుత్వానికి ఏ మాత్రం లేదు. కాని ఈ సంవత్సరం లైనింగ్ అయిపోయింది కాబట్టి తప్పనిసరిగా 300 క్యూసెక్కుల నీళ్లు కాలువల సామర్థ్యం మేరకు విడుదల చేయడానికి తప్పకుండా కృషి చేస్తాము.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : మంత్రి గారి సమాధానంలో సాంకేతిక కారణాల వల్ల నీళ్లు రాలేదని చెబుతున్నారు. దానివల్ల నష్టం రైతులు భరించాలా అధ్యక్షా? వారిచ్చిన ఏకరేజి 50 సంవత్సరాల క్రితంది. మేము దశాబ్దాలుగా సెస్ కడుతున్నాము. మెయిన్ కాలువలన్నీ మా గ్రామంలో నా పొలం లోంచి పోతున్నాయి. మేము ఐ.డి. క్రాప్పు మాత్రమే వేశాము. మంత్రి గారు చెప్పారు, రెండు తడులిస్తామని. ఐ.డి. క్రాప్పే గాని ప్యాడీ, కాటన్ వేయలేదు. రెండు తడులన్నారు. వాస్తవంగా మధ్యలో వర్షాలు పడ్డాయి. నీళ్లు సేవ్ చేయాలని కె.సి. కెనాల్‌కి వచ్చిన నీళ్లను సేవ్ చేశారు. ఆ రోజు ఎమ్మెల్యేలు అంతాకలిసి స్టాప్ చేయడం జరిగింది. కె.సి. కెనాల్‌కు ఎందుకిస్తున్నారు, ఒక మాజీ ఎంపీ గారి పవర్ ప్లాంటు రన్ చేయడానికి నీళ్లిస్తున్నారని, స్టాప్ చేయమని చెప్పడం జరిగింది. వర్షాలు ఆగిపోయాయి. ఎండలు రావడం వల్ల పర్రలు తీశాయి. తర్వాత నీళ్లు కావాలంటే మొదట కట్టుకున్న వాళ్లే కట్టుకున్నారు తప్ప కింది వాళ్లు కట్టుకోలేకపోయాము. మేము కాలువ వెంబడి అందరం ఎ.ఇ. గారితో కలిసి తిరిగాము. కింద

దాకా నీళ్లివ్వలేకపోయాము. గవర్నమెంటు అనేది కంటిన్యుయస్ ప్రాసెస్. గత ప్రభుత్వమో ఈ ప్రభుత్వమో. మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ఎకరానికి విత్తనాలు కొనలేని దౌర్భాగ్య పరిస్థితి ఉంది. నాలుగు సంవత్సరాల నుంచి కరువు ఉంది. అటు చెంపదెబ్బ, ఇటు గోడ దెబ్బ. ఈ రకంగా రైతులు ఎట్లా ఉండగలరు? ఒకసారి ఆలోచించి, సరైన నిర్ణయం తీసుకుని, నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. కొన్ని సంవత్సరాల నుండి సెస్ కడుతున్నాము. అగ్రికల్చర్ మినిస్టరు గారు నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గత సంవత్సరం నీటి లభ్యత ఆశించిన మేరకు లేనందువల్ల కె.సి.కెనాల్‌కు 2,65,625 ఎకరాలకు నీరు ఇవ్వవలసిన పరిస్థితులలో కేవలం ఒక లక్షా 95 వేలకు మాత్రమే, అది కూడా రెండు వేకెంట్సు ద్వారా మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇది 5 రీచ్‌లలో. గడివేముల మండలం 2వ రీచ్‌ల్ ఉంది. కింది ఆయకట్టు కడప వరకూ లక్షా 50వేల ఎకరాలకు రెండు వేకెంట్సు ద్వారా ఇవ్వడం జరిగింది. మాడర్నయిజేషను అయింది కాబట్టి, తప్పనిసరిగా సప్లయి చేసే అవకాశం ఉంది. కాంపెన్సేషను విషయానికి వస్తే, నీళ్లు లేనపుడు నీళ్లు ఇవ్వలేని పరిస్థితులలో కాంపెన్సేషనుకు నేను జవాబు చెప్పే పరిస్థితిలో లేను.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : మేము కె.సి. కెనాల్ కింద కాంగ్రెసు గవర్నమెంటులో రెండు పంటలు పండించుకోవడం జరిగింది. ఇప్పుడు ఒక పంట పోయి, కాళ్లు కడుకోడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి ఉంది. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి రాకుండా ఉండటానికి అలగనూరు రిజర్వాయరు నుంచి ఒక తూము కట్టి, కె.సి. కెనాల్‌కు గడివేముల మండలానికి సబ్‌స్టిట్యూట్ చేయాలి. అలగనూరు తూము పెట్టి, నీళ్లు ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. దీనికి అవకాశం ఉంది. భవిష్యత్తులో నష్టాలు రాకుండా ఉంటాయి. అలాగే నష్టపరిహారం కొంత ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు చేసిన సూచనను సాంకేతికంగా పరిశీలిస్తాము.

## కోఠి, మహిళా కళాశాలలోని మశీదు శిధిలావస్థలో ఉండుట

LAQ.NO.142(551)

sri Akbaruddin Owaisi(Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakutpura), Md. Muqtada Khan(Karwan), Syed Ahmed Pasha Quadri (Charminar)- Will the Minister for Minorities Welfare be pleased to state:

a) Whether it is a fact that the Mosque located inside the Women's College,Koti is in dilapdiated condition;
b) Whether it is also a fact that the Government has also sanctioned grant for renovation; and
c) If so, the action taken in this regard?

**SRI MOHD. FAREEDUDDIN (MINISTER FOR MINORITIES WELFARE):**

a) Yes Sir.
b) Yes Sir.
c) An amount of Rs.5.10 lakhs has been sanctioned and the work is in progress.

ఉ 8 . 40

శ్రీ ఎం . ఏ గఫూర్ (కర్నూల్): స్పీకర్ సార్, ఈ ప్రశ్నకు కొంత చరిత్ర ఉంది . కోఠీలో ఉన్న వుమెన్స్ కాలేజ్‌లో మాస్క్ ఉంది, టెంపుల్, చర్చి కూడా ఉంది . వక్ఫ్ ప్రాపర్టీస్ మీద హౌస్‌కమిటీ వేసిన సందర్భంగా హౌస్‌కమిటీ కోఠీ కాలేజ్‌కు

వెళితే లోపలకు రానివ్వలేదు . ఇది కంటెప్ట్ ఆఫ్ హౌస్ క్రిందకు వస్తుంది . దీనిపై ప్రివిలేజ్ మోషన్ కూడా ఆ రోజులలో ఇచ్చాము . టెంపుల్ బాగానే రన్ అవుతోంది . మంచిదే తప్పు కాదు . అక్కడ చదువుకునే ముస్లిం అమ్మాయిలు శుక్రవారం గానీ, రెగ్యులర్‌గా , రంజాన్ మాసంలో ప్రేయర్స్ చేసుకోడానికి పోతారు . అది చాలా డిలాపిడేటెడ్ కండిషన్లో ఉంది . చర్చ్ చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉంది . పారలు, పలుగులు లోపల పెట్టి చర్చ్ క్లోజ్ చేశారు . మాస్క్ రినోవేషన్ చేయాలని హౌస్‌కమిటీ రికమండ్ చేసింది . గవర్నమెంట్ డబ్బులు రిలీజ్ చేసినా కాలేజ్ మేనేజ్‌మెంట్ అటానమస్ పేరుతో వారు పనులు జరగకుండా అడ్డుకుంటున్నారు . దీనిపై ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ స్పందించాలి . మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఎప్పుడూ మైనారిటీగానే ఉంది లోపలకు రానివ్వడంలేదు . ముఖ్యమంత్రిగారు కానీ , కన్సరన్ మినిస్టరు హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరుగానీ చెబితే తప్ప మైనారిటీ మినిస్టరు చెబితే లాభం లేదు . డబ్బులు ఉన్నాగానీ కట్టడానికి లోపలకు రానివ్వడంలేదు . డబ్బులు ఇచ్చినా దీనిపై ఎవరూ స్పందించలేదు . ఇప్పటికి 5, 6 సంవత్సరాలు అయింది . ప్రివిలేజ్ క్రింద కూడా దీనిని తీసుకుని అక్కడ వున్న డైరెక్టర్ మీద యాక్షన్ తీసుకోవాలని హౌస్‌కమిటీ సూచించింది . దీనిపై గవర్నమెంట్ స్పందించాలి .

శ్రీ పి జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, ఈ వుమెన్స్ కాలేజ్‌లో వున్న మసీదు శిధిలావస్థలో ఉంది . దీనికి ఎంత ఎస్టిమేట్ చేశారు? ఇది ఏ పొజిషన్‌లో ఉంది . దీనికి రు 5 . 10 లక్షలు శాంక్షన్ చేశారు . అది సరిపోతుందా ? ఎన్ని రోజులలో రిపేర్ చేస్తారు ? చెప్పండి .

మహమ్మద్ ఫరీదుద్దీన్ ః స్పీకర్‌సర్, ఈ మసీదు ఎమౌంట్ రు 51 లక్షలు అని ఎం ఐ ఎం సభ్యులు చెప్పారు . ఇది రు 5 లక్షల పదివేలు శాంక్షన్ అయింది . పార్ట్ పేమెంట్ రు 2 . 10 లక్షలు ఇప్పటివరకు రిలీజ్ చేశాము . గౌరవసభ్యులు గఫూర్‌గారు చెప్పినట్లు వర్క్ ప్రోగ్రస్‌లో లేదు . కారణం గత ప్రభుతం వైఫల్యం వలన పనులు ప్రారంభం కాలేదు . ఇప్పుడు ఇది ప్రభుత్వదృష్టికి వచ్చింది . దీనికి అవసరమైతే ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్, మైనారిటీ, ఎం ఐ ఎం శాసనసభ్యులతో మీటింగ్ కన్వీన్‌చేసి పని ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు చేపడతాము .

శ్రీ ఎం ఏ గఫూర్ ః సార్, ఎంఎల్ ఏలు ఏమి చేస్తారు ? హౌస్‌కమిటీ రికమండ్ చేసింది . మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డబ్బులు ఇచ్చింది . ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు లోపలకు రానివ్వడంలేదు . డైరెక్టర్ లోపలకు ఎలౌ చేయడంలేదు . దీనిపై గవర్నమెంట్ స్పందించాలి . Whether they take steps or not? ఇది బేసిక్ క్వశ్చన్ . పోయిన ప్రభుత్వం ఇది చేయలేదు . మీ ప్రభుత్వ వైఖరి చెప్పండి . ఆయన విషయంలో హెల్ప్‌లెస్‌గా వ్యవహరించితే ప్రయోజనం ఉండదు .

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారు మిమ్ములను తమ సమాధానంతో తప్పకుండా కన్విన్స్ చేస్తారు . ప్లీజ్ టేక్‌యువర్ సీట్ .

మహమ్మద్ ఫరీదుద్దీన్ ః స్పీకర్‌సర్, గఫూర్‌సాబ్ లోపలకు రానివ్వడంలేదనే భావన వెలిబుచ్చుతున్నారు . ఆ రిపోర్టు ఆధారం చేసుకుని వర్క్ శాంక్షన్ చేశాము . ఎమౌంట్ రిలీజ్ చేశాము . వర్క్ స్టార్ట్ కావాలి దాని గురించి పర్స్యుయేషన్ చేయాలి . దాని గురించి ఆ రిజిస్ట్రార్‌ను పిలిపించి మాట్లాడి ఇమీడియట్‌గా పని ప్రారంభమయే విధంగా చర్యలు తీసుకుంటాము .

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.చే గ్రామీణ సర్వీసుల నిలిపివేత

ప్రశ్న నెం . 143 (81 పై )

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన రవాణా శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ ఎపిఎస్ఆర్టిసి లాభదాయకంగా లేదనే కారణంపై గ్రామీణ ప్రాంతాల బస్సు సర్వీసులను ఉపసంహరించిన విషయం వాస్తవమేనా ?

బి అయితే, గ్రామీణ ప్రాంతాలలోని రవాణా సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి ):**

ఎ లేదండీ .

బి ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ దేవినేని రాజశేఖర్ ః అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను , విజయవాడకు 20 కిలోమీటర్ల దూరంలో వున్న నా కానిస్టిట్యుయెన్సీలోని కమలంపాడు అనే మారుమూల గ్రామంలో లాభాలు రావడంలేదని, ఆటోలు తిరుగుతున్నాయని, దూరప్రాంతాలలో వున్న గ్రామాలలోని బస్సు సర్వీసులను ఆపివేస్తునారు, రద్దు చేస్తున్నారు అనే మాట వాస్తవమా అని మంత్రిగారిని అడుగుతున్నాము . ప్రాక్టికల్గా నా కానిస్టిట్యుయెన్సీలో జరిగింది . నేను 4, 5 సార్లు తిరిగి ఆర్ ఎం కు రిప్రజెంట్ చేశాను . ఆ రూట్లలో తారు రోడ్లు ఉన్నా కూడా కనెక్టెడ్ గ్రామాలు లేవనే సాకుతో ఆ రూట్లను రద్దు చేయడం జరిగింది . దీనిని పునరుద్ధరించే ఆలోచన ఉందా ? మనం సర్వీసు మోటోలో చేస్తున్నాము కాబట్టి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను తప్పకుండా పునరుద్ధరించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ డి నరేంద్రకుమార్ (పొన్నూరు)ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వాస్తవ పరిస్థితికి చాలా విరుద్ధంగా ఉంది . ఎందుకంటే మండల పరిధిలోని గ్రామాలను కలుపుతూ, జిల్లా హెడ్ క్వార్టరును కలుపుతూ వేయాలని సంబంధిత డి ఎం కు రాస్తే బస్సులో తగిన ప్రాయాణీకులు ఉండండం లేదు కాబట్టి సాధ్యపడదు, ఆర్టిసికి లాభదాయకం కాదని రిటెన్గా సమాధానం ఇచ్చిన పరిస్థితి ఉంది . మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే లాభదాయకం గా లేని గ్రామాలలో సర్వీసులను ఉపసంహరించిన విషయం వాస్తవమా అంటే లేదని చెబుతున్నారు . అక్కడ జరిగేదానికి మంత్రిగారు చెప్పే సమాధానం వాస్తవ విరుద్ధంగా ఉంది . సభను తప్పుదోవ పట్టించేవిధంగా ఉంది . చాలా గ్రామాలలో ఆటోలు, జీప్లు, తిరుగుతున్నాయనో, లేక తగినంత ప్రయాణీకులు, లాభాలు రావడంలేదనే రకరకాల పేర్లతో బస్సులను నడపడంలేదు . ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితిలో చాలా గ్రామాలలో ఆర్టిసి బస్సు పోని పరిస్థితి ఉంది . మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను . కన్సరన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి , ఏ గ్రామాలకు బస్సు వెళ్లడంలేదో, ఆ గ్రామాలకు జిల్లా హెడ్ క్వార్టరు కలిపే విధంగా తగిన ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ జి దేముడు (చింతపల్లి)ః అధ్యక్షా, ఏజెన్సీ మారు మూల గ్రామాలలో, ఇంతకుముందు గౌరవసభ్యులు ఏదైతే చెప్పారో అదేసాకుతో, ఆటోలు తిరుగుతున్నాయి, లాభాలు రావడంలేదని మారు మూల నడిపే బస్సులను ఆపివేశారు . మారుమూల వుండే గిరిజన గ్రామాలలో జనాభా తక్కువగా ఉంటుంది, గ్రామాలు ఎక్కువగా ఉంటాయి . ఉదాహరణకు నా నియోజకవర్గంలో చుక్కంపాడు గ్రామానికి వెళ్లే బస్సు ఆపివేశారు . దీనివ లన పేదప్రజలు చాలా అవస్థలు పడవలసిన పరిస్థితి వచ్చింది . అందువలన మారుమూల ప్రాంతాలకు ఏదైతే సర్వీసులు అపివేశారో వాటిని పునరుద్ధరించాలని కోరుతున్నాను .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్, అవకాశం అందరికీ వస్తుంది . దయచేసి కోపరేట్ చేయండి . మీరు అడిగిన తరువాత మినిస్టరుగారు సమాధానం ఇస్తారు .

ఒక గౌరవ సభ్యుడుః అధ్యక్షా, మెయిన్ ప్రాబ్లం సిటీ బస్సులో వారికి ఇచ్చిన పరిధిలో కాకుండా ఆ పరిధి దాటి వెళ్లడం వలన ఆర్‌టిసి సర్వీసు ఉండడంలేదు . నా నియోజకవ ర్గంలో ప్రతిచోట ఇదే సమస్య ఉంది . చిన్నప్పటి నుండి తిరిగే ఆర్‌టిసి బస్సులు తిరగడంలేదంటే, సంస్థ వారి పరిధి దాటి ముందుకు పోవడం వలన ఇబ్బంది కలుగుతున్నది . దానిని కంట్రోల్ చేయండి అని కంప్లయింట్ ఇస్తే మా కంట్రోల్ లేదు అంటారు . మరి కంట్రోల్ ఎక్కడ ఉందో తెలియదు . సిటీ బస్సులు వారి పరిధిలో వారిని తిరగనిస్తే ప్రయాణీకులకు సౌకర్యం కలుగుతుంది . ఆర్‌టిసికి లాభం వస్తుంది . అది కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి ః అధ్యక్షా, ఒకప్పుడు ఎపిఎస్ ఆర్‌టిసి అంటే దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అక్షరక్రమంలో కూడా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ముందున్నది . ఈ సంస్థ గిన్నిస్ బుక్‌లో కూడా ఎక్కింది . కానీ దురదృష్ట వశాత్తు ఇప్పుడు గౌరవసభ్యులు మాట్లాడుతూ, లేఖ రాశామనీ, సరిగా స్పందించడంలేదు, బస్సులు వెళడంలేదని మాట్లాడుతున్నారు . అది ఎప్పుడో నాకు అర్థం కాలేదు గానీ, మేము మొన్ననే వచ్చాము . రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని రంగాలకు మేలు చేయాలనీ, అదేవిధంగా రాష్ట్ర రవాణా సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉన్నాము . గౌరవ సభ్యులు రాజశేఖర్ ( నెహ్రూ ) గారు మారుమూల ప్రాంతానికి ఒక రూట్ రద్దుచేశామనే మాట చెబుతున్నారు . కృష్ణాజిల్లాలోని రెవిన్యూ గ్రామాలు మొత్తం 1006 ఉంటే 971 గ్రామాలకు మేము మేలైన రవాణా సౌకర్యం కలిగిస్తున్నాము . మొత్తం ఆ జిల్లాలో వున్న 14 డిపోలు చాలా సమర్థవంతంగా........

( అంతరాయం )

నేను చెప్పేది వినకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ ః మీకు బస్సు కావాలంటే నిశ్శబ్దంగా ఉండాలి . మీకు అవకాశం కావాలంటే మీరు నిశ్శబ్దంగా ఉండాలి.

శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి ః అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే ఈ రోజు రు 1000 కోట్ల నష్టాలలో ఉన్న సంస్థను వారసత్వంగా తీసుకున్నాము . అయినా జంకేది లేదు . సమర్థవంతంగా మెరుగైన సేవలు అందించడానికి, గ్రామీణ ప్రాంతాలలో , 60 శాతం గ్రామాలలో , రూరల్ ఏరియాలలో బస్సులు నడుపుతున్నాము . 30 శాతం మాత్రమే పట్టణ ప్రాంతాలలో నడుపుతున్నాము . ఇందులో దాపరికం లేదు . ప్రైవేట్ బస్సులు, వ్యాన్లు, ఆటోలు, జీప్‌ల వలన నిజంగానే నష్టం వస్తున్నది . మేము రెవ్యూ చేశాము . సకాలంలో బస్సు నడపకపోతే ప్రజల అవసరాలు, సామర్థ్యం పెరుగుతున్నది కాబట్టి ఏ వాహనం వస్తే దానిలో కూర్చుంటారు కాబట్టి నష్టం వస్తున్నది . అందువలన సకాలంలో బస్సు నడపాలని ఆదేశించాము . ఇందులో సందేహం అవసరం లేదు . కొన్ని గ్రామాలలో తిరిగి పునరుద్ధరించడం జరుగుతుంది . మీ సంపూర్ణ సహకారం మాకు కావాలి .

శ్రీమతి జి అరుణ కుమారి(చంద్రగిరి)ః అధ్యక్షా, గ్రామాలు బాగుపడాలంటే రోడ్లు, బస్సు చాలా ముఖ్యం . రవాణా సౌకర్యం ఉంటే గ్రామీణ ప్రాంతాలలో కూరగాయలు వంటివి తీసుకుని వెళ్లి వ్యాపారం చేసుకుని బాగుపడడానికి అవకాశం ఉంది

. మా చంద్రగిరి నియోజకవర్గం రూరల్ ఏరియా . బస్సులు చాలా రూట్లలో రద్దు చేశారు . ఒక ఎగ్జాంపుల్ చెబుతాను . ఐరాల మండలంలో పూర్తిగా బస్సులు సకాలంలో రావు, కొన్ని రద్దు చేశారు . ఎవరికో ఫోన్ చేద్దామని తీసుకుంటే క్రాస్‌టాక్ కన్వర్సేషన్ నాకు వినిపిస్తున్నది . దొంగబస్సు ఎప్పుడు వస్తుంది అని లేడీస్ ఎవరినో అడుగుతున్నారు . ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియదు అంటున్నారు . అక్కడ మండల మీటింగ్‌కు వెళితే చెప్పారు . సకాలంలో రాకుండా ప్రొద్దున నుండి మధ్యాహ్నం, సాయంత్రం వరకు కూర్చుంటే వస్తుందో రాదో తెలియదు కాబట్టి దొంగబస్సు అని పేరు పెట్టామని చెప్పారు . గ్రామీణ ప్రాంతాలలో ఈ బస్సులు సక్రమంగా నడవడంలేదు . కొన్ని రూట్లలో క్యాన్సిల్ చేశారు . జీపులు, వ్యాన్లు, ఆటోలలో వెళుతున్నారు కాబట్టి నష్టం వస్తున్నది . జీపులు, బస్సులు ఎందుకు వస్తున్నాయంటే, బస్సులేదు, రవాణా సౌకర్యం లేదు, ఉన్నా చెప్పిన టైంకు రాదు, వస్తే జీపులు, వ్యాన్ల బెడద ఉండదు . అందువలన చిత్తూరు డి ఎం గారికి స్ట్రిక్ట్ ఇనస్ట్రక్షన్స్ ఇచ్చి రూట్లను పునరుద్ధరించి, సకాలంలో బస్సు నడిపేదానికి చూడాలని మీద్వారా మంత్రిగారికి చెబుతున్నాను .

శ్రీ జె . శ్రీరంగనాయకులు (హిందూపూర్): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, రిప్రజెంటేషన్ ఎప్పుడో ఇచ్చారు అన్నారు, ఇప్పుడు పరిస్థితి కూడా అలాగే ఉంది . అనేక గ్రామీణ ప్రాంతాలలో ఇప్పుడు వున్న పరిస్థితి ఏమిటంటే, వారి అవసరాల కోసం పట్టణ ప్రాంతాలకు పోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు . ఎపిఎస్ ఆర్‌టిసి గ్రామీణ ప్రాంతాల బస్సు సర్వీసులను నిలిపివేశారు . లాభాలు రావడంలేదనే అభిప్రాయం చెబుతున్నారు . అన్ని ప్రాంతాలకు లాభం రావాలంటే సాధ్యం కాదు . కొన్ని మారు మూల ప్రాంతాలలో లాభం లేకపోయినా సేవాభావంతో కొన్ని సర్వీసులను తిప్పాల్సిన అవసరం ఉంది . కలెక్షన్ లేదని నిలిపివేస్తే ప్రైవేటు బస్సులు నడుస్తున్నాయి . అందువలన ప్రజాసేవ కోసం కొన్ని ప్రాంతాలలో నష్టం వచ్చినా కూడా మారుమూల ప్రాంతాల సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతున్నాను .

శ్రీ జి. బాబ్జీ (పరవాడ): గ్రామీణ ప్రాంతాలలో బస్సులు వేస్తే నష్టం వస్తున్నది అని చెబుతున్నారు . హైదరాబాద్‌లో గానీ , రాష్ట్రంలో ఉన్న ఇతర పట్టణాలలో గానీ ప్రైవేటు బస్సులు ఎకుకవగా తిరుగుతున్నాయి . వాటి ద్వారా నష్టం రావడంలేదు . దీనిపై అధ్యయనం చేసి గ్రామీణ ప్రాంతాలలో వస్తున్న నష్టాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ : మూడ్ ఆఫ్ ద హౌస్ మారు మూల ప్రాంతాలలో ప్రైవేటు వాహనాలు రావడం వలన సంస్థ బస్సులు రద్దు చేస్తున్నారు అంటున్నారు . ఇది సభ ఒపీనియన్‌గా ఉంది . దీనిపై స్పందించి చెప్పండి .

శ్రీ కె అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : ప్రతి నియోజకవర్గం బస్ సర్వీసుల పరిస్థితి గురించి చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి . మినిస్టరుగారు మీకు ఇంకా సమాచారం ఇస్తారు . మీ అందర్ని కన్విన్స్ చేస్తారు . ఆ తరువాత మీకు ఇంకా అవకాశం ఇస్తాను .
ఉ.9.00

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి : అధ్యక్షా, సకాలంలో బస్సులు నడవాలని, అదే విధంగా బస్సుల యొక్క సామర్ధ్యం పెరగాలని, ఇప్పుడు వున్న బస్సు రూట్లు పెరగాలని గౌరవ సభ్యులందరూ తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఒకప్పుడు ఎర్ర బస్సు అంటే సర్కార్ బస్ అని, ఆ బస్ తమకు కావాలని ప్రజలు తహతహలాడారు. ఇప్పుడు సోదరి అరుణగారు దానిని దొంగ బస్సు అంటున్నారు. 10 సంవత్సరాల క్రితం దొర బస్సు అని పిలువబడే పేరును తొలగించి దొంగ బస్సు అని పిలుస్తున్నారు. ఆ దొంగ బస్సు పేరును తొలగించి సర్వ సౌకర్యాలతో కూడిన బస్సులను వేస్తాము.

హైటెక్ బస్సుల వంటివి 20 శాతం సర్వ సౌకర్యాలతో కూడిన బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, సభ్యుల యొక్క కోరిక మేరకు నేను శాసన సభ్యులతో కూడిన సమావేశాన్ని ఏర్పాటు చేస్తాను. మీ సూచనలను తీసుకుని, ఏ మేరకు సామర్థ్యంగా నడపగలుగుతామనేది ఆలోచించి, మీ అందరి సహకారంతో తప్పనిసరిగా మెరుగైన సేవలను అందిస్తాము. ఎందుకంటే, మీరు ఊరికే బస్సులను వేయమని కార్లలోనూ, జీపులు, ఆటోలలోనూ తిరిగితే ప్రైవేటు వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. సామాజిక అవసరాల దృష్ట్యా బస్సులను ఏర్పాటు చేస్తాము. ఇందులో మా ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేదు. మేము వచ్చి ఒక్క నెల మాత్రమే అయింది, అందువల్ల మాకు కొంచం సమయం ఇవ్వండి, తప్పకుండా మీ అభినందనలు చూరగొనేలా చర్యలు తీసుకుంటాము.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, మంత్రిగారిని అడుగుతున్నాను. ఇదంతా గత ప్రభుత్వం చేసిన నిర్వాకమే. దగ్గర దగ్గర 2 సంవత్సరాల నుంచీ గ్రామీణ ప్రాంతాలకు బస్సులు వెళ్లడం లేదు. లోకల్ ఎం.ఎల్.ఎ.లతో, ఆర్.టి.సి. రీజినల్ మేనేజర్లతో మీటింగ్స్ పెట్టి, ఏ ఊళ్లకు బస్సులు వెళ్లడం లేదో పరిశీలన చేయాలి. ఏ ఊళ్లకు బస్సులు వెళుతున్నాయో, ఆ ఊళ్లలో ఊరికి దూరంగా వుండే హరిజన వాడలకు కూడా ఆ బస్సులు వెళ్లే ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అటువంటి చర్యలు తప్పకుండా తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి : అధ్యక్షా, దేవినేని రాజశేఖర్ గారు చెప్పిన ప్రకారం రీజినల్ మేనేజర్ స్థాయిలో ఆయా జిల్లాలలో వుండే శాసన సభ్యులందరినీ, రాజకీయాలకు అతీతంగా ఆహ్వానించి, రెవ్యూ చేసి, ఆ సమస్యలను అక్కడికక్కడ పరిష్కారం అయ్యేలా నేను ప్రయత్నం చేస్తాను. హరిజన వాడలకు రోడ్ సౌకర్యం బాగా వుండి, అక్కడకు బస్సు వెళ్లగలిగితే తప్పకుండా బస్సులను అక్కడి వరకూ నడుపుతాము.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : (మంత్రి వైపు చూస్తూ) దళిత వాడలకు, గిరిజన ప్రాంతాలకు కూడా బస్సు సౌకర్యాన్ని ఇంప్రూవ్ చేయండి.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో 19,296 బస్సులు నడుస్తున్నాయి. అవి ప్రతిరోజూ 1,43,428 ట్రిప్‌లలో రౌండ్ ది క్లాక్ తిరుగుతున్నాయి.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఏ ఏ ప్రాంతాలలో బస్సులు రావడంలేదో, ఆ ప్రాంతపు శాసన సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో అటువంటి సమావేశాలు ఏర్పాటు చేస్తారు.

( తిరిగి అంతరాయం )

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి : ఇంత తీవ్రమైన సమస్య అని మాట్లాడుతూనే, నేను చెప్పేది వినే ఓపిక లేకపోతే ఎట్లా ? అధ్యక్షా, గిరిజన ప్రాంతాలకు సైతం జనసాంద్రత వుండి, 1000 మంది కంటే జనాభా ఎక్కువగా వుండే గ్రామాలకు, అక్కడ రోడ్ సౌకర్యం వుంటే తప్పకుండా బస్సులను నడుపుతాము.

( తిరిగి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు పరిశీలిస్తామని చెబుతున్నారు. బస్సు ఇబ్బందులనేవి ప్రతి నియోజక వర్గంలోనూ వున్నాయి. దాని పైన మినిస్టర్ గారు స్పష్టమైన హామీని సభకు ఇచ్చారు. ఆ ప్రాంతంలో వుండే శాసన సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలలో వుండే సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ప్రతి నియోజక వర్గంలోనూ సమస్య వుంది కాబట్టి అందరు సభ్యులకూ అవకాశం ఇవ్వాలంటే అది సాధ్యం కాదు. ప్రత్యేకంగా ఎస్.టి.ప్రాంతాలలో, దళిత వాడలలో రోడ్ సౌకర్యం వున్న చోట్ల రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తాము, బస్సులు వేస్తామని చెప్పారు. మీకు ఇంకా ఏమి కావాలి ?

## కేంద్ర రుణాల రద్దు

ప్రశ్న నెం .144(475)

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు(తుని), టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్) - గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) రాష్ట్రానికి ఇచ్చిన కేంద్ర రుణాలను మాఫీ చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం 12వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేసిన విషయం వాస్తవమేనా ?

బి) అయితే, దాని వివరాలేమిటి ?

**ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి ( శ్రీ కె.రోశయ్య ):**

ఎ) అవునండీ. రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది వాటికోసం 12వ ఆర్థిక సంఘాన్ని అభ్యర్థించింది.

బి) (1) కేంద్ర రుణాలపై ప్రస్తుతం వున్న 10.5 శాతం వడ్డీ రేటును ప్రస్తుత మార్కెట్ రుణాలకు తగ్గించడం,

(2) మిగిలి వున్న కేంద్ర రుణాలను పాక్షికంగా రద్దు చేయడం

(3) రుణ సర్వీసింగ్ బాధ్యతలను తగ్గించడానికి వడ్డీ రేట్లను తగ్గించడంతోపాటు ప్రత్యేక రీ-షెడ్యూలింగ్ పథకాన్ని రూపొందించడం.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నా మొదటి ప్రశ్న, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంతకు ముందు ప్రభుత్వం చేసిన రిక్వస్ట్‌లు ఏవైతే వున్నాయో, అవన్నీ రీ-ఇటరేట్ చేయడం జరిగిందా ? అట్లా రీ-ఇటరేట్ చేస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

యొక్క రిప్లయ్ ఏమిటి ? అదే విధంగా 12వ ఆర్థిక సంఘానికి ఇచ్చిన డిమాండ్స్ ఏవైతే వున్నాయో, ఆ డిమాండ్స్‌ను యాక్సెప్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొస్తున్న విధానం ఏమిటి అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, 2003 సంవత్సరం జూలైలో ఆనాడు ప్రభుత్వం 12వ ఆర్థిక సంఘానికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఇటీవల 12వ ఆర్థిక సంఘం చైర్మన్ రంగరాజన్ గారు హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రిగారూ నేను, అధికారులు కలుసుకొని, ఆయనకు రిటెన్ రిప్రజెంటేషన్ ఏమీ ఇవ్వలేదు కాని, ఓరల్‌గా డిస్కస్ చేసాము. వారు మర్యాదపూర్వకంగా వచ్చారు, వారిని మేము మర్యాద పూర్వకంగా కలుసుకొని, గతంలో ప్రభుత్వం చేసిన డిమాండ్స్‌ను అన్నిటినీ సానుకూలంగా పరిశీలించమని కోరాము.

రాష్ట్రాల మీద రుణభారం ఎక్కువగా వుంది, వాటిని తగ్గించే ప్రయత్నం చేయమని కోరాము. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తాలను గణనీయంగా పెంచి తోడ్పడమని కోరాము. అటువంటి మాటలు వారికి ఓరల్‌గా చెప్పడం జరిగింది. రిటెన్‌గా మేము ఏమీ ఇవ్వలేదు. ప్రధాని మన్మోహన్ సింగ్ గారిని, కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి చిదంబరం గారిని, లాస్ట్ మంత్ ఢిల్లీకి వెళ్లినపుడు కలిసి, స్పెసిఫిక్‌గా వడ్డీ రేటు తగ్గించమని, కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తాలను పెంచమని వారిని కోరడం జరిగింది.

ఏమైనా మన ఒక్కరి కోరికనే మన్నించి కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేటు తగ్గించిందని నేను చెప్పడానికి ధైర్యం చేయలేను కాని, మనలాగే ఇతర రాష్ట్రాలు కూడా వారిని కోరి వుండవచ్చు. వడ్డీ రేటు 10.5 శాతం నుంచి 9.5 శాతానికి తగ్గించడమనేది మన రాష్ట్రానికి కొంత సహాయ పడుతుంది. గత ప్రభుత్వం ఇచ్చిన మెమొరాండంలో వున్న అంశాలన్నిటినీ పునరుద్ఘాటిస్తూ మరికొన్ని ప్రతిపాదనలు కూడా-- కేంద్ర బడ్జెట్ నుంచి కొన్ని స్పష్టంగా మనకు రావాలి కాబట్టి, అవి వచ్చిన తరువాత అవసరాన్నిబట్టి 12వ ఆర్థిక సంఘానికి అడిషనల్‌గా ఇచ్చే ఆలోచన కూడా చేస్తాము.
ఉ.9.10

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో, 12వ ఆర్థిక సంఘం వచ్చినప్పుడు, మెమోరండం సబ్మిట్ చేశారు. దాంట్లో చాలా అంశాలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఫైనాన్షియల్ రిలేషన్స్‌కి సంబంధించి, రాష్ట్రాలకు డివొల్యూషన్ 15శాతం పెంచాలని, మన రాష్ట్రంతోబాటు, ఇతర రాష్ట్రాలు కూడా కోరుతున్నాయి. మెమోరండంలో ఉన్న అంశాలను, డిమాండ్స్‌ని as it is గా ఈ ప్రభుత్వం 12వ ఆర్థిక సంఘం ముందు పెడుతుందా ? మార్పులు తీసుకువచ్చిన వాటిలో కొన్నింటిని డిలీట్ చేస్తుందా ?

శ్రీ కె. రోశయ్య :-అధ్యక్షా, డిలీట్ చేసే అలోచన లేదు. డిమాండ్స్ వారి వద్ద యథావిధిగా ఉన్నాయి. డిమాండ్స్ కొన్ని తగ్గిస్తున్నామని చెప్పే పరిస్థితి పొరపాటున కూడా చేయము. అదే కాకుండా, ఆ వాదనలను బలపరుస్తూనే, మరి కొన్ని సమస్యలు కూడా ప్రస్తావిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నుంచి డివిజబుల్ పూల్‌లో మనకు ఎంత వస్తుంది. సుమారు 250 కోట్ల వరకు వస్తుందని అంచనా వేసుకొంటున్నాం. ఆ ఫిగర్స్ కమ్యునికేటైన తరువాత ఫైనాన్స్ కమీషన్ వారికి చెప్పదలచుకొంటున్నాము. రాష్ట్రాల ఋణభారాన్ని తగ్గించే విధంగా కేంద్రం ఆలోచించాలని మొన్న ముఖ్యమంత్రి గారు వారితో ప్రస్తావించారు. ఇంకా స్పెసిఫిక్‌గా అడీషనల్ మెమోరండం కూడా ఇచ్చే ఆలోచన ఉంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క లోన్స్‌పైన వడ్డీ రేటు తగ్గించే ప్రపోజల్ లేటెస్టుగా బడ్జెటులో ప్రపోజ్ చేశారు. మనకు ఉన్న ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో మనం టోటల్‌గా డెట్ స్వాపింగ్ చేసుకొంటున్నాం. దాని వల్ల కొంత సేవింగ్ వచ్చింది. ఇప్పుడు రేటాఫ్ ఇంట్రస్ట్ తగ్గడం వల్ల, ఎక్కువ ఇంట్రస్ట్ ఉన్న వాటిని, తక్కువ రేటాఫ్ ఇంట్రస్ట్‌కి

డబ్బు తెచ్చి తీర్చడం వల్ల బాగా బెనిఫిట్ వుంటుంది. లేటెస్టుగా Government of India thinking కూడా తగ్గించాలనే ఉందని బడ్జెటులో చెప్పారు. ఈ సమయాన్ని బాగా సద్వినియోగం చేసుకొని, దీనిని తగ్గించుకో గల్గితే దీనిపైన వడ్డీ రేటు తగ్గుతుంది. దీని విషయమై గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రీ షెడ్యూల్‌మెంట్ క్రింద చాలా ప్రాజెక్టులు మనం తీసుకోవాలని ప్రపోజల్ పెట్టారు. కనీసం లోన్ రీ షెడ్యూల్‌మెంట్ చేసుకోగల్గితే, దాని వల్ల కూడా మనకు కొంత వెసలుబాటు కలిగి, ఇంకా ఎక్కువ ప్రాజెక్టులు తీసుకొడానికి అవకాశం ఉంటుంది. ఈరెండింటిపైన చర్యలు తీసుకొంటారా ? దీనితోబాటు, మీరు చెప్పినట్లు ఇంకా డెట్ స్వాపింగ్‌కి ఎక్కడెక్కడ అవకాశాలు ఉన్నాయో వాటిని చూడండి. ఆ సమయంలో చేసిన ఎక్సర్‌సైజ్ వల్ల More than 400 crores వరకు సేవింగ్స్ ఇంట్రస్ట్‌లోనే వస్తోంది. దీనిని మీరు ఇంకా కొనసాగించాలి. కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లను తగ్గిస్తున్న దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ వడ్డీకి తీసుకొన్న అన్ని లోన్స్‌ని కట్టేస్తే బాగుంటుంది. ఆ ప్రయత్నాన్ని కొనసాగించాలని, పకడ్బందీగా చేయాలని కోరుతూ, మీరేవిధంగా చేయాలనుకొంటున్నారో వివరించాలని మీ ద్వారా మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు చెప్పిన మాటలతో నేనూ ఏకీభవిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వంపై ఈ భారం తగ్గించుకోడానికి తప్పకుండా ప్రయత్నం చేయాలి. దీంట్లో భిన్నాభిప్రాయాలు లేవు. మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెటులో స్థూలంగా, ఇంకా స్పెసిఫిక్‌గా కమ్యునికేట్ కాకపోయినా, as seen from the Budget మనకు కొన్ని సౌకర్యాలు కలుగుతాయి. ఉదాహరణకు 2003-04వ సంవత్సరంలో share of central taxes for all the States put together రూ.63,717 కోట్లు ఉంటే, ఆ మొత్తాన్ని 2004-05వ సంవత్సర బడ్జెటులో రూ.85,227 కోట్లకు పెంచారు. దాని వల్ల ఆంధ్ర ప్రదేశ్ షేర్ యాక్చువల్‌గా 2003-04 రూ.5068 కోట్లు వచ్చింది. 2004-05లో అంచనా రూ. 6336 కోట్లు వస్తుంది. మేము స్టేట్ బడ్జెటు ప్రవేశ పెట్టినప్పుడు రూ.6056 కోట్లు గానే అంచనా వేసుకొనే చెప్పాము. అదనంగా ఇప్పుడు రూ.280 కోట్లు వచ్చే అవకాశం ఉంది. డెట్ స్వాపింగ్‌కి సంబంధించి రెటాఫ్ ఇంట్రస్ట్ తక్కువగా ఉన్నప్పుడు తప్పకుండా బారోయింగ్స్ చేసే, హెచ్చు రేటుతో ఉన్న భారాన్ని తగ్గించుకొనే ప్రయత్నం చేస్తాము. అంతేకాకుండా 10.5 శాతం ఇంట్రస్ట్ రేటు 9శాతానికి తగ్గించినందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ రూపంలో రూ. 31.74 లక్షలు ఈ సంవత్సరం వెసలుబాటు ఉంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, షేర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ వేరు, లోన్స్ వేరు. షేర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ ఒక్కో సందర్భంలో పెరగవచ్చు. ఒక్కో సందర్భంలో తగ్గ వచ్చు. ఈ సందర్భంలో పెరగవచ్చని అనిపిస్తోంది. మనం తీసుకొన్న లోన్స్‌లో 58శాతం సెంట్రల్ లోన్స్ ఉన్నాయి. 58శాతం సెంట్రల్ లోన్స్ పెరుగుతూనే ఉంటాయి. షేర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ పెరిగినా, లోన్స్ పెరుగుతాయి. దానికి ఈ రెండింటికి లింక్ లేదు. ఈ సంవత్సరం పెరిగితే పెరగవచ్చు. సెంట్రల్ పూల్ నుండి దాని జోలికి నేను వెళ్లడం లేదు. టోటల్ బారోయింగ్స్‌లో లోన్స్ 58శాతం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంకి సంబంధించినవి ఉన్నాయి. అటువంటప్పుడు మీరు వెయివర్ అడుగుతున్నారా? లేదా? వెయివర్ నిమిత్తం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేస్తున్నారా? అదే విధంగా ఇంట్రస్ట్ రేటు తగ్గిస్తున్నారా? లేదా? డెట్ స్వాపింగ్ అని గతంలో ఎల్.ఐ.సి. మొదలైన వాటి నుండి లోన్స్ తీసుకు వచ్చారు. అవి డైవర్ట్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. అవి డైవర్ట్ చేస్తే డెట్ స్వాపింగ్ ఏ విధంగా ఉపయోగించుకొంటారు, డెట్ స్వాపింగ్ చేయకపోతే రేట్లు పెరుగుతాయి. ఇంట్రస్ట్ పెరిగినప్పుడు ఆ పెరిగిన ఇంట్రస్ట్‌ని ఏ విధంగా ప్రభుత్వం మీట్ అవుతుంది..

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, డెట్ స్వాపంగ్ గురించి చెప్పారు. వారు ఆలోచన చేసిన రీతిలోనే మేమూ ఆలోచిస్తున్నాము. వడ్డీ రేటు ఎక్కువగా ఉన్న చోట తగ్గించడం జరిగింది. ఆ భారాన్ని తక్కువ వడ్డీతో ఋణాలు తీసుకువచ్చి వాటిని రీ పే చేసి బరువు తగ్గించుకొందాము. సెంట్రల్ షేర్ ట్యాక్స్‌లో డివిజబుల్ షేర్. నేను చెప్పింది, యాక్చువల్‌గా సెంట్రల్ మినిస్టర్ ప్రవేశ పెట్టిన బడ్జెటులో చెప్పిన మాటలే తప్ప ఇది మేము సాధించామని చెప్పడం లేదు. వడ్డీ రేట్లు పెరుగుతుంటాయి, నిజమే.

రెండవది  టోటల్ డెట్ 58శాతం అన్నారు.  అది క్యాల్కులేట్ చేయాలి.  డెట్‌కి సంబంధించి, ఏ డెట్ వచ్చినా, వరల్డ్ బ్యాంకు నుండి కానీయండీ,  అంతర్జాతీయ సంస్థల  నుండి కానీయండి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారానే అనేది ఒకటి ఉంది.  అది అందరికి తెలుసు.   నాకూ తెలుసు.  వాటి లిమిట్స్‌లో కూడా కంట్రోల్లో ఉండేట్లు చూస్తున్నాము. సాధ్యమైనంత వరకు మనం తెచ్చే ఋణాలు ఉత్పాదక రంగంలో ఖర్చు చేయడం ద్వారా ఉత్పత్తిని పెంచి, రీ పేమెంట్ కెపాసిటీ పెరిగే విధంగా ప్రయత్నం చేస్తున్నాము.

## బి.సి.విద్యార్థులకు కళాశాల రుసుములను తిరిగి చెల్లించుట

ప్రశ్న నెం.145 (598)

శ్రీ పి. సత్యనారాయణ (పెనుగొండ) – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చెల్లించిన కళాశాల రుసుమును కళాశాలలకు తిరిగి చెల్లించని విషయం వాస్తవమేనా ?

బి) అయితే, వాటి వివరాలేమిటి ?  ఆ మొత్తాన్ని ఎప్పుడు తిరిగి చెల్లిస్తారు ?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు )ః**

ఎ) 30–7–2002 తేదీగల ఎం.ఎస్. నెం. 90 జి.ఓ.లో నిర్ధారించిన ప్రాధాన్యత ప్రకారం బి.సి. విద్యార్థులు చెల్లించిన కళాశాల ఫీజులను ప్రభుత్వ కళాశాలలకు, ప్రభుత్వ సహాయ కళాశాలలకు మరియు ప్రయివేటు వృత్తి, పోస్టు గ్రాడుయేట్ కళాశాలలకు తిరిగి చెల్లించడమైంది.

బి) 2003–04 సంవత్సరానికి 69,283 మంది బి.సి.  విద్యార్థులకు రూ. 18.45 కోట్లను విడుదల చేయడమయింది.

శ్రీ కె. కళా వెంకటరావు(వనుకూరు):–  అధ్యక్షా, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చెల్లించిన కళాశాల రుసుమును కళాశాలలకు తిరిగి చెల్లించని విషయం వాస్తవమేనా ? అని ప్రశ్నిస్తే చెల్లించడం జరిగిందని, 2003–04 సంవత్సరానికి గాను రూ. 18.45 కోట్లు  ఇచ్చామని మంత్రిగారు చెప్పారు.  అయితే, 2001–02 మరియు 2002–03 సంవత్సరానికి గాను ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.  ఎంత మందికి చెల్లించారు.

బి.సి. విద్యార్థుల్లో చాలా మంది పేద వారు ఉన్నారు.  వారు ముందు ఫీజ్ సొమ్మును కళాశాలల్లో చెల్లించిన పిమ్మట, ప్రభుత్వం తిరిగి వారికి చెల్లిస్తోంది.   తిరిగి చెల్లించే రుసుము వారికి చెందకుండా కొన్ని కళాశాలలు, ప్రయివేటు, ఎయిడెడ్ కళాశాలలు వాటిని తిరిగి విద్యార్థులకు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు.  కొంత మందికి అసలు ఇవ్వడం లేదు.  ప్రభుత్వం దీనికి గాను పరిష్కార మార్గం కనుగొంటుందా?  వారి వద్ద నుండి కళాశాలలు ఫీజు  వసూలు చేయకుండా,  కళాశాలలే తీసుకొనే ఏర్పాటు చేస్తారు.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్):– అధ్యక్షా, బి.సి. విద్యార్థులకు సంబంధించి కళాశాలల్లో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ చేసే కంటే, ఈ ఫీజ్ వసూలు చేయకుండా ఉంటే బాగుంటుంది.   కళాశాలలు ప్రారంభమై ఒక నెల అయింది.  చాలా చోట్ల స్కాలర్‌షిప్స్ ఇంతవరకు అందలేదు.
ఉ.9.20.

కళాశాలలో బిసి విద్యార్థులకు ఇస్తున్నటువంటి ఉపకార వేతనాలు పెంచాలని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ విధంగా ఉపకార వేతనాలను పెంచే ఆలోచన ఉందా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

కెప్టెన్ వి. లక్ష్మీ కాంత రావు : అధ్యక్షా, 2003– 04 వ సంవత్సరంలో రూ. 1,200 లక్షలు మంజూరు ఉండగా 1,263.7 లక్షలను 1,55,707 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. 2003–04 సంవత్సరంలో రూ. 18.45 కోట్లను 69,283 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అయితే జి.ఓ. నెం . 90 ప్రకారం ముందుగా గవర్నమెంట్ ఇనిస్ట్యూట్స్‌కు తర్వాత యూనివర్శిటీ ఇనిస్ట్యూట్స్‌కు, గవర్నమెంట్ ఎయిడెడ్ కాలేజీలకు, ఆ తర్వాత ప్రయివేట్ కాలేజీలకు ఇవ్వవలసిందిగా నిర్ణయించడం జరిగింది. ఆ ప్రకారం డబ్బు చెల్లించడం జరుగుతుంది. ప్రతి కాలేజీలో ఎంత డబ్బు అవసరమో అంత డబ్బునూ గవర్నమెంట్ చెల్లించడం లేదు. అందులో కొంత భాగం మాత్రమే రీఎంబస్ చేయడం జరుగుతోంది. కాబట్టి ముందుగా విద్యార్థులు అమౌంటు కట్టవలసి ఉంటుంది. ఆ తర్వాత వాళ్లు రీఎంబస్ చేసుకోవడానికి సంబంధించి ఇప్పుడు వివరంగా, పూర్తిగా సమాధానం తెలియచేయడం కష్టం . కారణం మొదటి నుంచీ ఇదే ప్రకారంగా చేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు అడిగిన విధంగా ఈ సంవత్సరం చెల్లించవలసిన ఫీజుల రీఎంబస్‌మెంట్‌కు సంబంధించి గవర్నమెంట్ పరిశీలనలో ఉంది. గవర్నమెంట్ కాలేజీలకు, ప్రయివేట్ కాలేజీలకు చెల్లించడానికి సంబంధించి పరిశీలించడం జరుగుతోంది. పరిశీలన పూర్తయిన తర్వాత వారికి తక్షణమే సమాధానం చెప్పడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్ చేయడం అర్హత కలిగిన విద్యార్థులకు 30 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. ఇంకా 70 శాతం మంది విద్యార్థులు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ రీఎంబస్‌మెంట్ అందని పరిస్థితులున్నాయి. అందుచేత బిసి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బిసి విద్యార్థులు ఏమి అన్యాయం చేశారో గానీ బడ్జెట్‌లో కూడా ఈ సంవత్సరం తగ్గించడం జరిగింది. అంటే ఇంకా తగ్గిపోయే అవకాశం ఉంది. ఈవిషయాన్ని తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

మీరు రాష్ట్రాన్నంతటినీ యూనిట్‌గా చేసుకుని బిసి విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలను ఇస్తున్నారు. అయితే రాష్ట్రం మొత్తంలో, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో బిసి లు ఎక్కువ శాతం ఉన్నారు. దానిని తమరు గమనించాలి. అయితే ఈ జి.ఓ ద్వారా ముందుగా ప్రభుత్వ కళాశాలలకు ఇవ్వాలని అన్నారు. అయితే జరుగుతున్నదేమంటే జిల్లాలలో ప్రయివేటు కళాశాలలో, ఎయిడెడ్ కళాశాలలో గానీ ఉన్న వారు కొందరు అధికారుల వద్దకు పోయి పైరవీలు చేసుకుని ముందుగా ప్రయివేటు కళాశాలలకు రీయింబర్స్ తెచ్చుకుంటున్నారు. అందువల్ల పేద బి.సి. విద్యార్థులు ఎవరయితే గవర్నమెంట్ కాలేజీలలో చదువుతున్నారో వారికి అందడం లేదు. అందువల్ల విద్యార్థులంతా యాజిటేషన్ చేస్తున్నారు. ఆ వార్తలను పత్రికలలో, టి.వి.లలో తమరు చూసే ఉంటారు. నేను అడిగేదేమంటే అర్హులైన విద్యార్థులు ఎందరయితే స్కాలర్‌షిప్స్ కొరకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారో వారందరికీ మీరు చెల్లించే విధంగా చేయాలి. ఎందుకంటే దరఖాస్తు చేసుకున్న 100 మంది విద్యార్థులలో 30 మందికి మాత్రమే ఈ డబ్బు వెళుతున్నది. మిగిలిన వారంతా ఇబ్బందులు పడవలసి వస్తున్నది. కాబట్టి దరఖాస్తు చేసిన అర్హులైన బిసి విద్యార్థులందరికీ దీనిని చెల్లించాలని కోరుతున్నాను.

మొన్న కూడా నేను ప్రశ్నా సమయంలో ఈ విషయం గురించి మాట్లాడదామనుకున్నాను. నాకు అవకాశం రాలేదు. ఇది సబ్జెక్ట్ కాకపోయినా ఇప్పుడు తమకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం అడ్మినిస్ట్రేట్ చేస్తున్న హాస్టల్స్ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ చదువుకోవలసిందిగా మనం మెసేజ్ ఇస్తున్నాం. దాని వల్ల విద్యార్థులంతా చదువుకోవాలనే ఉత్సాహంతో ఉన్నారు. కానీ మనం

అడ్మినిస్ట్రేట్ చేస్తున్న హాస్టల్స్‌లో సీట్లు  చాలా తక్కువగా ఉన్నాయి. అంటే 1200 మాత్రమే ఉన్నాయి.    కానీ చదువుకోవాలనే ఉత్సాహంతో దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఎక్కువ మంది ఉంటున్నారు.  కాబట్టి   మంత్రి గారు దృష్టి పెట్టి అప్లికేషన్స్ పెట్టుకున్న విద్యార్థులందరికీ అడ్మిషన్ దొరికే విధంగా , ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా చర్యలు తీసుకుని, వారికి చదువుకునే అవకాశం కల్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజా రావు ( పాడేరు ): అధ్యక్షా,గిరిజన ప్రాంతాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో, యూనివర్శిటీలలో చదువుతున్న విద్యార్థులు బిసి విద్యార్థులే  కాకుండా ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు  కూడా ఉన్నారు.  ఉపకార వేతనాల విషయంలో వారికి కూడా అవకాశం కల్పించాలి.   గత ప్రభుత్వం, గత సంవత్సరం అంటే 2003– 04 సంతవ్సరానికి  సంబంధించి విద్యార్థులకు  చెల్లించవలసిన  ఉపకార వేతనాలు ఈ రోజు వరకూ కూడా చెల్లించలేదు.   స్కూల్స్‌లో స్కాలర్‌షిప్స్ చెల్లించబడలేదు.   ప్రస్తుత ప్రభుత్వం గతంలో జరిగిన విధంగా పొరపాట్లు జరుగకుండా వాటిని సరిదిద్ది స్కూల్స్‌లో ఈ ఉపకార వేతనాలను  చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రి గారికి  మనవి చేస్తున్నాను. అదే విధంగా  ఆ బ్యాలెన్స్‌లను ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలుపవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు):  అధ్యక్షా, బిసి విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్ చేయడంలో చాలా డిలే జరుగుతున్నది. 4, 5 సంవత్సరాలుగా   పే చేయవలసిన ఎరియర్స్ ఉన్నాయి.  తర్వాత బడ్జెట్ ఎన్‌హెన్స్‌మెంట్ జరిగినప్పుడల్లా ఈ గ్యాప్ రావడం జరుగుతున్నది.  స్టూడెంట్స్ మెయిన్టెనెన్స్ హాస్టల్స్ అన్నీ  సక్రమంగా పని చేయాలంటే, అక్కడి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే  ప్రభుత్వం ఎరియర్స్ లేకుండా ఎప్పటికప్పుడు, ఏ సంవత్సరానికా సంవత్సరం  విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పే చేయాలని కోరుతున్నాను.  ఆ అవకాశం ఉందా అని  మంత్రి గారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

కెప్టెన్ వి. లక్ష్మీ కాంత  రావు :  అధ్యక్షా, గౌరవ సభ్యులు అడ్మినిస్ట్రేషన్ విషయం గురించి అడిగారు.   తప్పకుండా వారడిగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.  అవకతవకలు ఏమైనా ఉన్నా, వా టిని సరిచేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

గత సంవత్సరం రూ. 5.20 కోట్లు  మంజూరు అయితే, రూ. 6.20 కోట్లు  చెల్లించడం జరిగింది.  హాస్టల్ సీట్స్ గురించి అడుగుతున్నారు.  పది సంవత్సరాల నుంచి దాదాపు  ఒక్క కొత్త హాస్టలును కూడా  బి.సి లకు ఇవ్వడం  జరగలేదు. ఈ సంవత్సరం  బిసి  లకు పది వేల సీట్లుగా పెంచినట్లు పోయిన సారి ప్రశ్నలో సమాధానం చెప్పడం జరిగింది.   అందువల్ల బడ్జెట్‌లో తగ్గించే సమస్య లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ  నోముల నరసింహయ్య (నక్రెకల్):  అధ్యక్షా, తమ ద్వారా  విజ్ఞప్తి చేస్తున్నాను.    కొంత  కాన్సెంట్రేట్ చేయండి. మీరు  బిసి విద్యార్థులకు ఇచ్చిన  ఫీజు రీయింబర్స్ యాజమాన్యం వద్ద ఉంటుంది.    మోడ్ ఆఫ్ పే మెంట్  డైరెక్టుగా యాజమాన్యానికి పోతే ఉపకార వేతనాల దుర్వినియోగం అవుతున్నాయని,  చెక్స్ ద్వారా ఇచ్చాము.  హైస్కూల్స్‌లో కూడా చెక్ ద్వారా ఇచ్చాము.   ఈ మోడ్ ఆఫ్ పే మెంట్  విషయంలో దుర్వినియోగం జరిగి, పే మెంట్ ఇవ్వవలసిన విద్యార్థికి కాకుండా,  ఆ కాలేజీ  వారి వద్ద ఉంది.  దయచేసి దీనిలో మా జిల్లాకు సంబంధించి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంబంధించి  జిల్లాల బి.సి ఎమ్ఎల్ఏ ఉంటే వారితో ఒక కమిటీ  వేసి ఖచ్చితంగా పేమెంట్ జరుగుతుందో , లేదో రెవ్యూ  చేయమని చెప్పాము.    ఎంత వచ్చిందో వివరాలు అడిగాము. ఆ విధంగా అవినీతిని  కొంత అరికట్ట వచ్చు, ఇర్రెగ్యులర్ పే మెంట్స్ తగ్గిపోతాయి.    మీరు ఆ విధంగా  కమిటీలను వేసి వాటిని అరికడతారా లేదా?   ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో బిసి విద్యార్థులకు ఉపకార వేతనం పోయిన సంవత్సరం రాలేదు.  దాని మూలంగా విద్యకు కొంతమంది  దూరం అవుతున్నారు.    హైస్కూల్స్  స్థాయి నుంచి

మొదలు పెడితే కాలేజీ స్థాయి వరకు మీ వద్ద ఎంత ఉంది? గత సంవత్సరం ఎంత పెండింగ్ ఉంది? ఈ సంవత్సరం ఎంత చేస్తారు? ప్రస్తుతం సమాచారం లేకపోతే కనీసం మాకు సర్క్యులర్ తయారు చేసి ఇచ్చే ప్రయత్నం చేస్తారా? వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట్ రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఉపకార వేతనానికి సంబంధించి ప్రయివేట్ కాలేజీలలో ఎవరయితే చదువుతున్నారో ఆ పిల్లలను ఈ ఫీజులు కట్టలేదని బయటకు పంపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి పాస్ కాలేదని పిల్లలను బయటకు పంపిస్తున్నారు. మరి మంత్రి గారు పంపించడం జరిగిందని చెబుతున్నారు. నేను నిన్ననే కరీం నగర్ వెళ్లాను. అక్కడ ఇంకా రాలేదని చెబుతున్నారు. అసలు ఈ విధంగా ఈ ఉపకార వేతనాలు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు జరుగుతున్నది? ఈ విషయమ్పై రెవ్యూ చేసి ఈ బడ్జెటులో తొందరగా పంపించవలసిన అవసరం ఉంది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం దీనిని త్వరగా ఇచ్చినట్లయితే విద్యార్థులకు ఇబ్బందులు ఉండవు. అర్హులయిన వారికి దీనిని అందేలా చేయాలి. పైరవీలకు తావులేకుండా, ఆ అవకాశం లేకుండా మెరిట్ బేసిస్‌లో ఈ ఉపకార వేతనాన్ని అందించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.30

కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారంగా మోడ్ ఆఫ్ పేమెంటులో అవకతవకలు ఏమన్నా జరుగుతుంటే వారు చెప్పినట్టుగా లోకల్ ఎంఎల్ఏ ద్వారా ఈ అంశం జరగాలని వాళ్లుచెబుతున్నారు. దానిని తప్పకుండా పరిశీలిస్తామని తెలియచేస్తున్నాను. స్కాలర్‌షిప్‌లకు సంబంధించి పోయిన సంవత్సరం నిర్ణయం , వచ్చే సంవత్సరం తప్పకుండా పగడ్బందిగా ఈ ప్రభుత్వం చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## గ్రామీణ రోడ్ల మరమ్మత్తుకై నిధుల మంజూరు

ప్రశ్న నెం.146(67)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ)– గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) గ్రామీణ రోడ్లు మరమ్మతు చేయడానికి నిధులు మంజూరుకై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమేనా?

బి) అయితే, కేంద్రం నుండి ఎంతమొత్తంలో నిధులను కోరారు? దానికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):**

ఎ) లేదండి,

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు నిర్వహణ, మరమత్తులు చేశారు. ముఖ్యంగా గ్రామీణ పరిధిలో ఎన్ని రోడ్లు నిర్మాణంలో ఉన్నాయి? వాటి నిర్వహణ మరమత్తుల కోసం ఏ మేరకు నిధులు అవసరం అవుతాయి? వాటిని ఎక్కడ నుంచి సమకూరుస్తావున్నారు? అదే విధంగా నా బోర్డుకు రాష్ట్రం నుంచి ఏమైనా ప్రతిపాదనలు వెళ్లినాయా?

మంజూరు అయినదా? నాబార్డు వారి దగ్గర ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి వారి స్పందన ఏమిటి? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గ్రామీణ పరిధిలో ఒక తారు రోడ్డు నిర్మాణం చేయాలంటే ఎంత ఖర్చు అవుతుంది. మొన్న బడ్జెటు ప్రసంగంలో వచ్చే 5 సంవత్సరాలలో 13 వేల కిలో మీటర్ల గ్రామీణ రోడ్లను తారురోడ్లుగా మారుస్తామని చెప్పారు. అదే విధంగా 4 సంవత్సరాలలో 4,286 కిలోమీటర్ల రోడ్లను నెట్‌వర్క్‌ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. బడ్జెటులో దీని కోసం ఎంత కేటాయించారు. గతంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో ప్రధాన మంత్రి గ్రామిణ సడక్ యోజన్ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో బ్రహ్మాండంగా రోడ్లను అభివృద్ధి చేశాము. అదే విధంగా పిఎంఎస్‌జి పై పథకం క్రింద మన రాష్ట్రానికి ఎంత మేరకు డబ్బు వస్తుంది. ఆర్‌టిసి గ్రామీణ ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలకు రావాలంటే గ్రామీణ రోడ్ల నెట్‌వర్క్ బాగా ఉండవలసిన అవసరం వున్నది. ఏ విధంగా రోడ్ల నిర్మాణం, నిర్వహణ, మరమత్తులు చేస్తారు? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:అధ్యక్షా, గ్రామీణ రోడ్ల మరమత్తులకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వదు. బడ్జెటు నుంచే వాటిని సమకూర్చుకోవడం జరుగుతోంది. ఈ సంవత్సరం 94 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. నాబార్డు నుంచి ఈ సంవత్సరం 450 కోట్ల రూపాయలు వస్తుందని అభిప్రాయం మాకు వుంది. కొత్త రోడ్లు అప్‌గ్రేడ్ చేసే దానికి పిఎంఎస్‌జిపై మేము ఉపయోగిస్తామనే మాట తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె.పి. కొండారెడ్డి(మార్కాపూర్): అధ్యక్షా, గత ప్రభుత్వం పిఎంఎస్‌జిపై ప్రపోజల్సు దాదాపు 2 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఈ 12వ శాసన సభకు ఎన్నికైన కొత్త శాసన సభ్యులచేత పూర్వ శాసన సభ్యుల ప్రపోజల్సు తీసివేసి కొత్త శాసన సభ్యుల ద్వారా ప్రపోజల్సు ఈ ప్రభుత్వం తీసుకుంటుందా ? లేదా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఇప్పటికే ప్రపోజల్సు సెంట్రల్ గవర్నమెంటుకు పంపడం జరిగింది. కాబట్టి మళ్లీ కొత్త ప్రపోజల్సు తీసుకోవడం జరగదు. ఇప్పుడు ఇచ్చే ప్రపోజల్ ఏమైనా వుంటే ఇన్‌క్లూడ్ చేసి మేము టేకప్ చేస్తామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

## అటవీ అధికారులచే ప్రపంచ బ్యాంక్ మరియు నాబార్డు నిధుల వినియోగం

ప్రశ్న నెం .271 (147)

సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల),ద్రోణంరాజు సత్యనారాయణ (విశాఖపట్నం -1),సరిపల్లి రంగరాజు(విశాఖపట్నం - 2), కరణం ధర్మశ్రీ(మాడుగుల), ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు)- గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలో అడవులు అభివృద్ధికోసం ప్రపంచ బ్యాంక్, నాబార్డ్ నుండి అప్పుచేసి తెచ్చిన నిధులతో అటవీశాఖ అధికారులు డైనింగు టేబుళ్లు, మైక్‌సెట్లు, షామియానాలు మొదలైనవి కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా?

బి) అయితే, ఆ విధంగా నిధులను వినియోగించిన డివిజన్ల వివరాలు ఏమిటి?

సి) అందుకు గల కారణాలు ఏమిటి?

**అటవీ, పర్యావరణశాఖ మంత్రి (శ్రీ ఎస్.విజయరామరాజు):**

ఎ) అవునండీ.

బి, సి) వివరాలను సభకు సమర్పించడమయినది.

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, అడవుల అభివృద్ధి కొరకు ప్రపంచ బ్యాంకు నుంచి చాలా డబ్బు తీసుకునివచ్చారు. ఐఆర్‌డిఏ నుంచి అప్పులు తీసుకొచ్చి కాని ఖర్చు పెట్టింది మీరు ఆలోచిస్తే టెంట్ హౌస్ సామగ్రి 253, మైక్ సెట్లు 274, టేబుల్సు 996, కుర్చీలు 2632, . అప్పులు తీసుకొచ్చిన ధనం దుర్వినియోగం అవుతుందని అర్థం అవుతుంది. ప్రపంచ బ్యాంక్ నుంచి ఎంత రుణం తీసుకొచ్చారు? నాబార్డు నుంచి ఎంత రుణం తీసుకొచ్చారు? కాకినాడలో కొనుగోలు చేసిన టెంట్ హౌస్ సామగ్రి 97, మైక్ సెట్లు 97, టేబుల్సు 970, కుర్చీలు 2425, ఎంత డబ్బు దుర్వినియోగం అయినదో దీనిని బట్టే అర్థం అవుతుంది. రాష్ట్రంలో ఎన్ని వన సంరక్షణ సమితులు ఉన్నాయి? వన సంరక్షణ సమితులపై ఖర్చు పెట్టారన్న ఆరోపణ ఉన్నది. ఎంత డబ్బు ఖర్చు అయినది? అదే విధంగా నీరు, మీరు కార్యక్రమం క్రింద 353 కోట్లరూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. దుర్వినియోగం చేసిన అధికారి తెలిసినప్పటికి, పేపర్లో పబ్లిష్ చేసినప్పటికి కూడా ఎందుకు చర్య తీసుకోలేదని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. వారి మీద ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు? తప్పక చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన పట్టిక చూస్తే ఇది ఏదన్నా వ్యాపారం చేయడం కోసమా, అద్దె దుకాణం పెట్టడడం కోసమా అర్థం కావడం లేదు. ప్రపంచ బ్యాంక్ నుంచి నాబార్డు నుంచి తెచ్చిన నిధులు అడవుల అభివృద్ధి కోసం . ఆ పర్పస్ మానివేసి బల్లలు, మైక్‌సెట్లు, టెంట్‌హౌస్‌లు ఇలాంటివి కొన్నారు అంటే, ఈ ధనం ఏ రకంగా దుర్వినియోగం అయిందో స్పష్టంగా మనకు అర్థం అవుతుంది. ఒక్క విశాఖపట్టణం డివిజన్ చూసినట్లయితే 33 టెంట్‌హౌస్ సామాగ్రి, 50 మైక్‌సెట్లు కొన్నారు. వీటివల్ల గిరిజనులకు లేక అడవుల అభివృద్ధికి ఏమి ప్రయోజనం వున్నది? ఏ ప్రయోజనం కోసం బల్లలు, టెంట్స్, మైకులు కొన్నారు. సరైనటువంటి సమాధానం మంత్రిగారినుంచి రావాలి, మొత్తం వీటి కోసం ఖర్చు పెట్టిన నిధులు ఎంత? నాబార్డు, ప్రపంచ బ్యాంకు ఎసెట్సు క్రియేట్ చేయడానికి పనికి వచ్చే నిధులు అవి , దీనివల్ల ఎసెట్సు ఏమి క్రియేట్ కావు కదా, పైన దుర్వినియోగం అయినదని స్పష్టంగా తెలుస్తుంది. దీని క్రింది ఎంత ఖర్చు పెట్టారు మైక్ సెట్సు, టెంట్‌హౌస్‌లో ఇవి అన్ని కూడా ఏమి ప్రయోజనం కోసం ఉపయోగించారు ఎవరెవరికి ఇచ్చారు? ఏ గ్రామల్లో ఇచ్చారు? ఆ వివరాలు తెలియజేయగలరా?

Smt. K.PRABHAVATHAMMA(Rajampet): Sir, Under this component, some of the VSS procured the equipment given under item 'b' above. They use these equipment to conduct VSS meetings and also rent these out occasionally, to earn some income for the VSS for village development. రాష్ట్రంలో వీటిని అద్దెకు ఇచ్చినందువల్ల ఎంత ఆదాయం వచ్చింది? మీకు ఖర్చు ఎంత శాతం? దీనివల్ల ఏమి మేలు జరుగుతున్నది? ఎందుకు ఇంత డబ్బు ఖర్చు పెట్టవలసి వచ్చింది?

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు అవునని జవాబు చెబుతున్నారు. ఈ అప్పు తెచ్చేటప్పుడు టెంట్ హౌస్ సామాగ్రి, మైక్‌సెట్లు, బల్లలు, కుర్చీలు కొంటామని ఏమైన అగ్రిమెంటు చేసుకున్నారా? నిబంధనలు ఏమైనా ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా ఖరీదు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? దేని కొరకు ఈ రకమైన పద్ధతుల్లో ప్రభుత్వం అప్పుతెచ్చిన సొమ్మును దుర్వినియోగం చేసింది దానికి సరైన జవాబు ప్రభుత్వం నుంచి కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్) : అధ్యక్షా, అటవీ అభివృద్ధి కొరకు నాబార్డ్‌నుండి, ప్రపంచబ్యాంక్‌నుండి చాలా డబ్బు తీసుకురావటం జరిగింది. టెంట్‌హౌస్‌లు, మైక్‌సెట్లు, బల్లలు, కుర్చీలు కొనుగోలు చేయటం జరిగిందని చెప్పారు. కాంటూర్ ట్రెంచస్‌ను ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో భాగంగా చాలాచోట్ల కలిపి చేయటం జరిగింది. కొన్ని వందల కోట్ల రూపాయలు

ఫారెస్ట్ అధికారులు ఈ కాంటూర్ ట్రెంచస్‌పై ఖర్చుచేస్తున్నారు. అసలు ఈ కాంటూర్ ట్రెంచస్ ఎక్కడ టేకప్ చేస్తున్నారు, వాటర్ పాండ్స్ ఎక్కడ టేకప్ చేస్తున్నారు అనే వివరాలు జిల్లాలవారీగా కూడా లేవు. వాటన్నింటినీ కూలంకషంగా చర్చించటానికి, దానిని పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేయించటానికి ఎటువంటి ప్రయత్నం చేస్తున్నారు? ఈ వందల కోట్ల రూపాయల దుర్వినియోగంపై విచారణచేసి ఇందులో ఏయే అధికారులు ఇన్‌వాల్వ్ అయ్యారో తెలుసుకుంటారా? వారిపై మంత్రిగారు సరైన చర్య తీసుకోవటానికి ఏదైనా ఆలోచన చేస్తున్నారా? కాంటూర్ ట్రెంచస్, వాటర్ పాండ్స్ విషయంలో ఎంతమేరకు దుర్వినియోగం జరిగిందో తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, సభ్యులు నిధులు దుర్వినియోగమయ్యాయనే అపోహలో ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు గతంలో అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు, నేను డెప్యూటి లీడర్‌గా ఉన్నప్పుడు ఈ క్వశ్చన్ మేమే వేశాము. కొన్ని కారణాలవల్ల ఈ క్వశ్చన్ రాలేదు. అప్పుడు నేను కూడా అవినీతి జరిగిందనే అనుకున్నాను. టెంట్ హౌస్‌లు, టేబుల్స్, మైక్‌సెట్లు, కుర్చీలు మొదలైనవి కొనటానికి గైడ్‌లైన్స్ ఉన్నాయి. అడవుల రక్షణ మరియు అభివృద్ధిలో భాగంగా 1990వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని మార్గదర్శక సూత్రాలను జారీచేసింది. గౌరవసభ్యులు గాదె వెంకటరెడ్డిగారు, ద్రోణంరాజు సత్యనారాయణగారు, ప్రభావతమ్మగార్లకు మారుమూల గ్రామాలలో ఉన్న గిరిజనుల జీవన పరిస్థితులు తెలియవు. పెళ్లిల్లు, శుభకార్యాలు చేసుకోవాలంటే అవసరమైన మైక్‌సెట్లు, షామియానాలు, బల్లలు, కుర్చీలు మొదలైనవి వారు కోరిన ప్రకారం సమకూర్చటం జరిగింది. ఇవి కొనటానికి గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయి. ఒక్క కాకినాడ డివిజన్‌లోనే ఎక్కువ కొనటం జరిగింది. అక్కడ 97 షామియానాలు, 97 మైక్‌సెట్లు మొదలైనవి ఎక్కువగా కొనటం జరిగింది. దీనిపై ఎ.సి.బి. దర్యాప్తుకు ఆదేశించాము. ఆరు మాసాల్లో రిపోర్ట్ వస్తుంది. రిపోర్ట్ వచ్చిన తరువాత తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. ధర్మశ్రీ: అధ్యక్షా, అటవీ అభివృద్ధి కోసం ప్రపంచబ్యాంక్‌నుండి, నాబార్డ్‌నుండి నిధులు తీసుకురావటం జరిగింది. సామాజిక అటవీ నిర్వహణ కోసం వి.ఎస్.ఎస్.లు ప్రవేశపెట్టామని చెప్పారు. వి.ఎస్.ఎస్.ల ద్వారా మంచి కార్యక్రమాలు తీసుకోవాలి. విశాఖపట్నం డివిజన్‌లో టెంట్‌హౌస్‌లు 33, మైక్‌సెట్లు 50 కొనుగోలు చేసినట్లుగా చెబుతున్నారు. అసలు వీరికి దుకాణాలు ఉన్నాయా? నాబార్డ్ నిధులను అటవీ ప్రాంతాలలో సామాజిక అభివృద్ధి కోసం వినియోగిస్తే మంచిది. నిధులు సద్వినియోగమయ్యేలా కార్యక్రమాలు చేపట్టాలి. ఈ కొనుగోళ్లవల్ల సామాజికంగా గిరిజనులకు మేలు జరిగే అవకాశం లేదు. ఈ షాప్స్ ఎన్ని ఉన్నాయి, ఈ షాప్స్‌పై ఎంత ఇన్‌కమ్ వస్తుందో తెలియచెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి(మక్తల్): అధ్యక్షా, ప్రపంచాబ్యాంక్, నాబార్డ్‌లనుండి అప్పు తీసుకువచ్చినట్లు చెప్పారు. ఎంత అప్పు తెచ్చారు? ఎప్పుడెప్పుడు అప్పు తెచ్చారు? తెచ్చిన అప్పును ఎక్కడెక్కడ వినియోగించారు? తద్వారా ఏ ప్రాంతాలు అభివృద్ధిచెందాయో తెలియచేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం): అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో ప్రపంచబ్యాంక్‌నుండి ఋణాలను తీసుకురావటం జరిగింది. అందులో విలేజెస్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ కోసం ఎంత శాతం ఖర్చుపెట్టవచ్చు? దీనిపై నిబంధనలు ఉన్నాయి? నిబంధనలు ఉన్నట్లయితే ఆ నిబంధనల ప్రకారమే కొనుగోళ్లు చేశారా, లేదా అనేది స్పష్టంచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, అటవీశాఖ ప్రపంచబ్యాంక్, నాబార్డ్‌లనుండి నిధులు తీసుకువచ్చి వాటిని వి.ఎస్.ఎస్.ల పేరుతో కొన్ని వందల కోట్లు ఖర్చుపెట్టారు. ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో చెక్‌డ్యామ్‌లు, డ్రింకింగ్ వాటర్ కోసం ఇతర నిర్మాణాలు చేపట్టారు. వీటి పనుల్లో ఏమాత్రం నాణ్యత లేదు. పూర్తిగా అవినీతిమయం అయ్యాయి. జాయింట్ ఎకౌంట్

పేరుతో వి.ఎస్.ఎస్. వారిని ఇబ్బందులుపెట్టారు. వాటిపై విచారణ జరిపించాలి. సిమెంట్ లేకుండా చెక్‌డ్యామ్స్ కట్టారు. రాయి, ఇసుక కలిపి పైన పూతపోశారు. ఒక్కొక్క చెక్‌డ్యామ్‌కు రూ.50,000 నుండి రూ.1,00,000 ఖర్చు చూపించారు. అటువంటి భద్రాచలం నియోజకవర్గంలో 100 చెక్‌డ్యామ్‌లు చూపిస్తాను. కాలితో కొడితే రాళ్లు పడతాయి. వీటపై ఎంక్వైరీ చేయించాలి. వెంకటాపురం మండలం, కొత్తూరు గ్రామంలో వి.ఎస్.ఎస్.వారు వాటర్ ట్యాంక్ కట్టారు. అక్కడ త్రాగటానికి కూడా మంచినీరు లేదు. బోర్లు వేసినా నీరు పడటంలేదు. అటువంటి చోట వాటర్ ట్యాంక్ కట్టారు.

శ్రీమతి కె. ప్రభావతమ్మ: మంత్రిగారు మాట్లాడుతూ మాకు గ్రామీణ ప్రాంతాలగురించి, గిరిజన ప్రాంతాలగురించి తెలియదని అన్నారు. అది కరెక్ట్ కాదు. నేను ఉండేదే మారుమూల ప్రాంతంలో. టౌన్‌కు, నేను ఉండే పల్లెకు సుమారు 35 కిలోమీటర్ల దూరం ఉన్నది. నా గ్రామం కొండ ప్రక్కనే ఉన్నది. నా గ్రామంలో చాలామంది గిరిజనులు ఉన్నారు. మంత్రిగారు అట్లా మాట్లాడితే ఎట్లా? నా గ్రామంలో వి.ఎస్.ఎస్.లు ఉన్నాయి. మా గ్రామంలో ఎక్కడా పనులు చేయలేదు. ఈ డబ్బు ఈవిధంగా దుర్వినియోగం చేసే బదులు సక్రమంగా ఖర్చుచేయమనండి. నేను ఉండేది పల్లెలో, ఆయన ఉండేది టౌన్‌లో. ఇట్లా మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, తప్పు ఒప్పుకుంటున్నాను. నేను చెప్పిన పేర్లనుండి ప్రభావతమ్మగారి పేరు తొలగిస్తాను. This question pertains to the purchase of tent houses and all those things. వరల్డ్‌బ్యాంక్‌వారినుండి ఎన్ని నిధులు తీసుకువచ్చారని గౌరవసభ్యులు అడిగారు. ఆ పూర్తి సమాచారం ప్రస్తుతం నావద్ద లేదు. మాజీమంత్రివర్యులు అయ్యన్నపాత్రుడుగారు ఒక ప్రశ్న వేశారు. వారు మంత్రిగా ఉన్న కాలంలోనే ఇది జరిగింది. నర్సిరెడ్డిగారు, మిగిలిన కొందరు సభ్యులు ప్రశ్నలు అడిగారు. వాటికి సంబంధించి స్పెసిఫిక్‌గా ప్రశ్నలు వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, ప్రపంచబ్యాంక్‌నుండి మరియు నాబార్డ్‌లనుండి తీసుకువచ్చిన డబ్బు దుర్వినియోగం అయినదని మంత్రిగారిని మేము ప్రశ్నించాము. వారు గాదె వెంకటరెడ్డిగారికి తెలియదు, గిరిజన ప్రాంతాలలో సమస్యలు మాకు తెలియవని మాట్లాడటం సమంజసం కాదు. షామియానాలు, కుర్చీలు, డైనింగ్ టేబుల్స్, మైక్‌సెట్స్ మొదలైన వాటిని కొనుగోలుద్వారా దుర్వినియోగానికి పాల్పడినట్లు నేను చెబుతుంటే మేము గిరిజన ప్రాంతాలలో ఉండేవారము కాదని మంత్రిగారు చెప్పటం భావ్యం కాదు. 2001-02లో జరిగిన అవకతవకల విషయం మనవిచేశాను. ఎందుకు యాక్షన్ తీసుకోవటంలేదని నేను అడిగితే వారు ఆవిధంగా మాట్లాడటం సరికాదు. ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలి.

శ్రీ ఎస్. విజయరామరాజు: క్షమించాలి. గాదె వెంకటరెడ్డిగారికి తెలియదనేది నా ఉద్దేశ్యం కాదు. గిరిజన ప్రాంతాల్లో పెళ్లిళ్లు జరిగినప్పుడు టెంట్ హౌస్‌లు కూడా ఉండేవి కావు. ఆ విషయం వారికి తెలియదని అన్నానుగాని మిగిలిన విషయాలు వారికి తెలియదని కాదు. దీనిపై ఎ.సి.బి. ఎంక్వైరీ వేశాము. ఇదికాకుండా వేరే ఏదైనా ఎంక్వైరీ వేయాలని సభ్యులు భావిస్తే దానికి మేము సిద్ధమే.

MR. SPEAKER: What action you have taken?

SRI S. VIJAYARAMARAJU: Regarding Kakinada, we have taken action. We ordered for A.C.B. enquiry.

ఉ.9.50

**గిరిజన ఉప – ప్రణాళిక క్రింద నిధుల మంజూరు**

ప్రశ్న నెం .148(84-పై)

శ్రీ ఆజ్మీరా గోవింద నాయక్ (ఖానాపూర్)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మహారాష్ట్రలో అమలు చేసిన విధంగానే గిరిజన ఉపప్రణాళికను అమలుపరచవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించిన మాట వాస్తవమేనా?

ఆ. అయితే, దీనిని ఎప్పుడు అమలుపరుస్తారు?

ఇ. గడచిన 5 సంవత్సరాలలో గిరిజన ఉపప్రణాళికకు చెందిన ఆరు శాతం నిధుల నుండి కేటాయించిన నిధుల మొత్తం ఎంత?

**ముఖ్యమంత్రి గారి తరపున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్)**

అ. అవునండీ.

ఆ. ఈ విషయం పరిశీలనలో ఉంది.

ఇ. గడచిన 5 సంవత్సరాలలో మొత్తం ప్రణాళిక వ్యయం, గిరిజన ఉపప్రణాళిక కేటాయింపులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(Rupees in Crores)

| Year | Total Plan Expr. | T.S.P Allocation | Percentage of Allocation |
|---|---|---|---|
| 1999-2000 | 5491.51 | 224.10 | 4.08 |
| 2000-2001 | 7708.00 | 198.38 | 2.57 |
| 2001-2002 | 8373.00 | 320.30 | 3.82 |
| 2002-2003 | 10,100.00 | 589.89 | 5.84 |
| 2003-2004 | 10,970.46 | 735.18 | 6.70 |

శ్రీ ఎ. గోవింద నాయక్: స్పీకర్ సార్, యాభై లక్షల మంది గిరిజనులకు 5938 గిరిజన గ్రామాలకు సంబంధించిన విషయం ఇది. కేంద్రప్రభుత్వం మహరాష్ట్ర తరహాలో మన రాష్ట్రప్రభుత్వాన్ని ఉప ప్రణాళిక అమలు చేయమని చెప్పడం మంత్రి గారు దానికి ఒప్పుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం. మహరాష్ట్ర తరహా ఉప ప్రణాళిక అంటే ఏమిటి? మీరు చెప్పిన లెక్కల ప్రకారం ఈ ఉప ప్రణాళిక క్రింద 13 వేల కోట్ల రూపాయలలో దాదాపు 8 వేల కోట్ల రూపాయలు న్యాయబద్ధంగా కేటాయించవలసిన అవసరం ఉంది. కాని, గత 5 సంవత్సరాలలో ఈ విధంగా కేటాయించలేదని మంత్రి గారు చెప్పిన జవాబులో తెలుస్తుంది. ఆ ఉప ప్రణాళికలో నిర్దేశించిన విధంగా ఒక సంవత్సరంలో వంద కోట్లు ఖర్చుపెడితే అన్ని గిరిజన గ్రామాలకు డ్రింకింగ్ వాటర్ సరఫరా చేయవచ్చు. 150 కోట్లు ఖర్చు పెడితే అన్ని గిరిజన గ్రామాలను ఎలక్ట్రిఫికేషన్ చేయవచ్చు. ఈ విధంగా 5 సంవత్సరాల కాలంలో దాదాపు 4, 5 వందల కోట్లు ఖర్చు పెడితే గిరిజన గ్రామాలన్నింటికి అవసరమైన త్రాగునీరు, కరెంటు, రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలన్ని కల్పించి బ్రహ్మాండగా డెవలప్ చేసే అవకాశం ఉండి కూడా ఇంతకు ముందు ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయలేదు.

అధ్యక్షా, ఇది యాభై లక్షల మంది గిరిజనులకు సంబంధించిన సమస్య కాబట్టి కనీసం ఈ ప్రభుత్వమైన స్పందించి ఈ ఉప ప్రణాళిక క్రింద గత సంవత్సరం నిధులను సక్రమంగా కేటాయించి గిరిజనులు ఎదుర్కొంటున్న బాధల నుండి వారిని రక్షించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. బాబూ రమేష్ (ఎల్లవరం): అధ్యక్షా, మా తూర్పు గోదావరి జిల్లాలోని రంపచోడవరం ఐ.టి.డి.ఎ. పరిధిలో అనేక గిరిజన గ్రామాలున్నాయి. అందులో బోగోరం మండలం, జగ్గం పేట మండలంలోని గిరిజన గ్రామాలలో త్రాగునీరు రోడ్లు వంటి కనీస వసతులు లేనందువల్ల అక్కడి గిరిజనులు ఉన్న సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఈ మండలాలలోని గిరిజన గ్రామాలను సబ్ ప్లాన్ ఏరియా క్రింద చేర్చి అభివృద్ధి చేసే అవకాశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, ఈ సంవత్సరం 2004-2005లో గిరిజన ప్రణాళిక క్రింద 770.33 కోట్లు కేటాయించడం జరిగింది. గిరిజనులకు కేటాయించిన డబ్బును తప్పకుండా ఖర్చు చేయడం జరుగుతుంది. డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం చెప్పింది తప్పకుండా అమలుచేస్తుందని దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. గౌరవ సభ్యులు ఉప ప్రణాళిక గురించి అడిగారు. తరువాత మహారాష్ట్ర ప్యాట్రన్ ఏ విధంగా ఉంటుందని అడిగారు. మన దగ్గర ఏ విధంగా అమలవుతుందని అడిగారు.

అధ్యక్షా, ఇది చాలా పెద్ద విషయం. 1950 సంవత్సరంలో భారత రాజ్యాంగం గిరిజనులకు కొన్ని రాజ్యాంగ పరమైన హక్కులను కల్పించడం జరిగింది. దానికి అనుగుణంగా 1956లో గిరిజన ప్రాంతాల అభివద్ధి కొరకు ట్రైబల్ డెవలప్‌మెంట్ బ్లాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, 1956 నుండి 1959 వరకు జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే గిరిజన ప్రాంతాలు అంతగా అభివృద్ధి కాలేదని కేంద్రప్రభుత్వం భావించి 1959లో లేబర్ కమీషన్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. వారు 1959 నుండి 1961 వరకు పరిశీలన చేసి గిరిజన ప్రాంతాలకు, బయటి ప్రాంతాలకు చాలా వ్యత్యాసం ఉందని గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరగలేదు కాబట్టి దానికి ఒక ప్రత్యేక వ్యూహాన్ని, ప్రణాళికను ఏర్పాటు చేస్తే తప్ప అభివృద్ధి జరగదని సిఫార్సు చేయడం జరిగింది. అందుకోసం 1975లో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కొరకు ఉప ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, ఈ ఉప ప్రణాళిక క్రింద షెడ్యూల్ తెగల వారిని సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడం, రెండవది గిరిజనులు దోపిడీకి గురి కాకుండా వారి హక్కులను కాపాడాలనే రెండు ముఖ్యవిషయాలు చేరి ఉన్నాయి. దీని మీద ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు ఇస్తూ వచ్చినప్పటికీ తగిన అభివృద్ధి జరగలేదని ప్రభుత్వం భావించింది. అందుకు గాను 1986లో అప్పటి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన జి.ఒ ఇశ్యూ చేసి అభివృద్ధి చేయాలని ఆదేశాలు ఇచ్చింది. కాని, 2001 వరకు చూసినట్లయితే వారి అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని భావించి కేంద్రప్రభుత్వం ఢిల్లీలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన గిరిజన శాఖా మంత్రులందరినీ పిలిపించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహారాష్ట్ర టైప్ ఆఫ్ డెవలప్‌మెంట్ అనగా గిరిజన ఉపప్రణాళికను టేకప్ చేసి అభివృద్ధి చేయాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే మహారాష్ట్రలో అమలు చేసే పద్ధతి ఏమిటంటే, అక్కడ వివిధ శాఖలకిచ్చే డబ్బు వారి దామాషా పద్ధతిలో అంటే గిరిజనుల జనాభా నిష్పత్తిని బట్టి ఆ డబ్బంతా గిరిజన శాఖా కంట్రోల్‌లో పెడతారు. ఆ డబ్బుతో గిరిజన శాఖ గిరిజనులకు కావలసిన మంచినీరు విద్యుత్, రోడ్లు తదితర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం వెనుకబడి ఉన్న గిరిజన గ్రామాలలో ఖర్చు చేసి ఆయా గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇదే మహారాష్ట్ర టైప్ ఆఫ్ ప్యాట్రన్.

ఉ.10.00

అది గిరిజనులకు సంబంధించిన మహారాష్ట్ర పేట్రన్. అదే పద్ధతిని అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ 200–2004 వరకు ఈ కార్యక్రమం అమలు జరుగలే దు. మహారాష్ట్ర టైపులో అంటే అక్కడ ఏవిధంగానైతే కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉప ప్రణాళిక క్రింద గిరిజనులకు సంబంధించి వివిధ శాఖ లకు ఇచ్చినటువంటి ఆరు శాతం నిధులను గిరిజన శాఖ ఆధీనంలో ఉంచి ఖర్చు చేస్తారో అదే మాదిరిగా ఇక్కడ కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని అమలు చేసే విషయాన్ని పరిశీలిస్తుంది.

శ్రీ ఎ . గోవింద నాయక్ ః అధ్యక్షా, వీరు చూపించిన లెక్కల ప్రకారం ఐదు సంవత్సరాల నుంచి ఉప ప్రణాళిక క్రింద ఏదైతే ఆరు శాతం నిధులు కేటాయించాలో దాన్ని కేటాయించడం లేదని క్లియర్‌గా చెప్పారు. ఇప్పుడైనా ఖచ్చితంగా కేటాయింపులు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు బాబూ రమేష్‌గారు మాట్లాడుతూ, రంపచోడవరం ఐటిడిఏ ఏరియాలో కొన్ని గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియాలోకి రాలేదు, కాబట్టి అక్కడి గిరిజనులకు మంచినీరు, రోడ్లు వంటి సౌకర్యాలు కల్పించ లేకపోతున్నాం, ఆ గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలోకి చేర్చే ప్రతిపాదన ఏదైనా చేస్తారా అని అడిగారు. ఇది కేంద్ర ప్రభుత్వం చేయవలసిన పని. ఒకవేళ వివరాలు ఇస్తే వాటిని ఎగ్జామిన్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడానికి ప్రయత్నం చేస్తాం . గౌరవ సభ్యులు గోవింద నాయక్‌గారు ఉప ప్రణాళిక గురించి చెప్పారు. ఇపుడు ఉప ప్రణాళిక క్రింద నిధులు కేటాయిస్తున్నారు. కాని వివిధ శాఖల పరిధిలో అవి వుండడం వల్ల వాళ్లు తగినంత శ్రద్ధ చూపలేకపోతున్నారు. గిరిజనులకు ఇంత ఖర్చు పెట్టామని మాత్రమే మాకు సమాచారం ఇస్తున్నారు గాని అసలు ఏమి చేస్తున్నారో మా దృష్టికి రావడం లేదు. ఉదాహరణకు ఇరిగేషన్ శాఖలో ప్రత్యేకంగా వారు గిరిజనులకు ఖర్చు చేసే అవకాశం తక్కువ. కాని పెద్ద మొత్తంలో ఆ శాఖకు నిధులు కేటాయించడం జరుగుతోంది. అదే విధంగా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో కూడా గిరిజనులకు సంబంధించి ఆరు శాతం నిధులు ఖర్చు పెట్టలేకపోతున్నారు. ఈవిధంగా కొన్ని శాఖలు చేయలేకపోతున్నాయి కాబట్టి మొత్తం ప్రణాళిక వ్యయంలో గిరిజనులకు సంబంధించి ఆయా శాఖలకు కేటాయిస్తున్న ఆరు శాతం నిధులను గిరిజన శాఖ ఆధీనంలో పెట్టినట్లయితే గిరిజనాభివృద్ధి జరుగుతుంది. మహారాష్ట్రలో ఆవిధంగా వివిధ శాఖలకు గిరిజనుల విషయమై కేటాయించిన ఆరు శాతం నిధులను గిరిజన శాఖ ఆధీనంలో వుంచారు కాబట్టి అక్కడ గిరిజనాభివృద్ధి తగినంత జరిగినట్లు కనబడుతోంది. కాబట్టి ఇక్కడ కూడా వివిధ శాఖలకు కేటాయించే ఆరు శాతం నిధులను గిరిజన శాఖ ఆధీనంలో వుంచి గిరిజనులను అభివృద్ధి పథంలోకి తీసుకరావాలనే ఆలోచనలో ప్రభుత్వం వుంది, now it is under consideration. ఆవిధంగా అమలు చేస్తే గిరిజనాభివృద్ధి జరుగుతుంది. ఇది కేంద్ర ప్రభుత్వ ఆలోచన, మా ఆలోచన కూడా అదేనని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అమరచింత నియోజకవర్గంలో పాఠశాలల పనితీరు

**ప్రశ్న నెం. 149( 469)**

**శ్రీమతి ఎస్. స్వర్ణా సుధాకర్(అమరచింత)** – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ . మహబూబ్‌నగర్ జిల్లా, అమరచింత నియోజకవర్గంలో పనిచేస్తున్న అనేక పాఠశాలల్లో తగినంత మంది బోధన సిబ్బంది లేని విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, అన్ని పోస్టులను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి;

ఇ. తరగతులను 7వ తరగతి, 10వ తరగతిల వరకు పెంచాలని ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా;

ఈ. అయితే, ఎప్పటిలోగా వీటిని పూర్తి చేయడమవుతుంది?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి) ః**

అ & ఆ. లేదండి. 966 పోస్టులకు గాను 887 పోస్టులను భర్తీ చేయడమయింది. 79 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను సాధ్యమయినంత త్వరగా 2003 డి.ఎస్.సి అభ్యర్థుల ద్వారా భర్తీచేయడమవుతుంది. అయినప్పటికీ, ఈ పోస్టులను భర్తీ చేసేంతవరకు విద్యా వాలంటీర్లను నియమించవలసిందిగా మండలి విద్యాధికారులకు ఆదేశాలను జారీ చేయడమయింది.

ఇ. నాలుగు అప్పర్ ప్రైమరీ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనలు ప్రొసెస్‌లో ఉన్నాయి.

ఈ. అన్ని అప్‌గ్రేడేషన్ ప్రతిపాదలనపైన త్వరలో నిర్ణయం తీసుకోడమవుతుంది.

శ్రీమతి ఎస్. స్వర్ణా సుధాకర్ : అధ్యక్షా, గౌరవ పాఠశాల విద్యాశాఖా మాత్యులు శ్రీమతి రాజ్యలక్ష్మిగారు డీటెయిల్డ్‌గా విషయాన్ని వివరించినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అయితే కొన్ని విషయాలను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. ముఖ్యంగా ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసినంత మాత్రాన, స్కూల్స్ అప్‌గ్రేడ్ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. ఎందుకంటే గత ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసినా, దాని అమలులో నిజాయితీగా కృషి చేయకపోవడం వల్ల చాలా పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడమే గాకుండా కొన్ని స్కూల్స్‌కు కాంపౌండ్ వాల్స్ కూడా లేకుండా పోయాయి . మరి కొన్నింటిలో కూర్చోవడానికి కుర్చీలే కాదు కదా డస్ట్‌బిన్స్ గాని, చాక్‌పీస్‌లు గాని ఏమీ లేవు. అంతేగాకుండా విద్యార్థులు త్రాగడానికి మంచినీళ్లు కూడా లేక చాలా ఇబ్బందిపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అందరూ విద్యావంతులు కావాలని ప్రభుత్వం చెబుతున్నా, తమ పిల్లలు గొప్ప చదువులు చదివి ఉద్యోగస్తులు కావాలని తల్లిదండ్రులు ఆరాటపడుతున్నా పాఠశాలల పరిస్థితులు ఇలా వుంటే ఎవరు మాత్రం తమ పిల్లలను స్కూల్స్‌కు పంపిస్తారు చెప్పండి ! అందుకే గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్ .రాజశేఖర్ రెడ్డి గారు, ఎడ్యుకేషన్ మినిస్టర్ శ్రీమతి రాజ్యలక్ష్మిగారు ప్రచార ఆర్భాటానికి పోకుండా పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ఏకైక లక్ష్యంతో కృషి చేస్తున్నారు. కనుక మా అమరచింత నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి నిలిపి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని మీద్వారా కోరుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ముందు ప్రశ్న బోధన సిబ్బంది మీద అడిగారు. కాని అనుబంధ ప్రశ్నలో బిల్డింగులు, శానిటేషన్ మీద అడగడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేని విషయం మాకూ తెలుసు . ఈ ఉపాధ్యాయుల భర్తీతోబాటు కనీస సౌకర్యాలను కూడా త్వరలోనే పాఠశాలలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం . డిపెప్ ద్వారా, సర్వశిక్షా అభియాన్ ద్వారా ఈ స్కూల్ బిల్డింగ్స్, శానిటేషన్ ప్రోగ్రామ్ చేపట్టడం జరుగుతుంది. ఎక్కడ అవసరమైతే అక్కడ వారి అభ్యర్థన మేరకు త్వరలో చర్చలు చేపడతామని గౌరవసభ్యురాలికి మీద్వారా తెలియజేస్తున్నాను.

## కొమరాడ మండలంలో నాగావళిపై వంతెన నిర్మాణం

**ప్రశ్న నెం .150(331)**

**సర్వశ్రీ కె. లక్ష్మణ మూర్తి(నాగూర్), సున్నం రాజయ్య, ఎం. నరసింహ(ఇబ్రహీంపట్నం), ఎన్. నర్శింహయ్య, టి. వీరభద్రం(ఖమ్మం), ఎం.ఏ.గఫూర్, జె. రంగారెడ్డి(మిర్యాలగుడ), పాటూరి రామయ్య(గిద్దలూరు), కె. వెంకటనరసయ్య (మధిర) . గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ. విజయనగరం జిల్లా కొమరాడ మండలంలో పూర్ణపాడు , లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. అయితే, దానికి అయ్యే ఖర్చు ఎంత? అది ఎప్పటిలోగా పూర్తవతుంది?

**సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. లక్ష్మణ మూర్తి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూసిన తర్వాత చాలా బాధ అనిపిస్తోంది. ప్రధానంగా నాగూరు నియోజకవర్గంలో కొమరాడ మండలం చాలా వెనుకబడి ఉంది. రాయఘడ్ – పార్వతీపురం రహదారి తప్ప అక్కడ వంతెన గాని రోడ్లు గాని ఉన్న పరిస్థితి లేదు. కొమరాడ ప్రక్కన నాగావళి నది ప్రవహిస్తోంది. ఈ కొమరాడ మండలానికి సంబంధించి 9 పంచాయతీలు ఏటికి అవతల వున్నాయి. కొమరాడ మంల కేంద్రానికి రావాలంటే అవతల వున్న ప్రజలు రహ దారి లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఈ 9 పంచాయతీల క్రింద 40 గ్రామాలుంటే వాటిలో 30 గ్రామాలు గిరి జన గ్రామాలు . 1995 వ సంవత్సరంలో పూర్ణపాడు–లాబేసు మధ్య గిరిజనులు పడవ ఎక్కి నది దాటుతున్న సందర్భంలో పడవ మునిగిపోయి 32 మంది గిరిజనులు చనిపోవడం జరిగింది. అప్పుడు మంత్రిగా వున్న దేవేంద్రగౌడ్‌గారు ఆ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే గాకుండా వారికి మర బోట్లతోబాటు అక్కడ వంతెన కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు మంత్రిగారి సమాధానం చూసిన తర్వాత అసలు చనిపోయిన 32 మంది గిరిజనుల విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, లేదా? అలాగే గిరిజనులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించారా లేదా అనే డౌట్ వస్తోంది. చనిపోయిన 32 మంది గిరిజనుల విషయానికి ప్రాధాన్యం ఇవ్వకుండా , మంత్రిగారు సమాధానం చెబుతూ ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదంటే చాలా బాధ అనిపిస్తోంది. కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అక్కడ వంతెన నిర్మాణం చేయడానికి స్పష్టమైన ప్రతిపాదన చేయబో తోందా? గతంలో 32 మంది గిరిజనులు చనిపోయిన మాట వాస్తవమా, కాదా? ఆ సంఘటన జరిగిన తర్వాత అప్పుడు మంత్రిగా వున్న వారు అక్కడికి వచ్చి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని హామీ ఇచ్చిన విషయం వాస్తవమా, కాదా? ఈ విషయాలను ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం వుంది.

ఉ.10.10

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా పూర్ణపాడు గ్రామం నుండి లాబేసు గ్రామం వరకు అప్రోచ్ రోడ్డు మాత్రమే ఉంది. ఈ గ్రామాల మధ్య నాగావళి నది ప్రవహిస్తున్నది. ఇక్కడ ప్రాజెక్టు కట్టాలంటే సుమారు రు.5.5 కోట్లు కావాలి. ఇది పెద్ద ప్రాజెక్టు. గిరిజన శాఖతో సాధ్యమయ్యే పని కాదు. ఎస్టిమేట్ చేయించి గౌరవ సభ్యులు అడిగిన మేరకు నాబార్డుకు పంపించి మంజూరు చేయించి 29 గ్రామాల ప్రజలకు ఐదారువేల మంది గిరిజన ప్రజలకు ఏర్పాటు చేయాలని ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దీనికి ప్రపోజల్స్ తయారు చేయించి గవర్నమెంట్‌కు నుండి నాబార్డుకు పంపించి మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: అధ్యక్షా, రెడ్యానాయక్‌గారు ముఖ్యమంత్రిగారి తరపున సమాధానం చెబుతున్నారు. గిరిజన శాఖ తరపున సమాధానం చెప్పాలి. డబ్బులు లేవంటే ఎలా? ఒక ప్రాంతానికి సంబందించి 32 మంది గిరిజనులు చనిపోయారని సభ దృష్టికి వచ్చింది. ప్రక్కన ఆర్ అండ్ బి వారు చెప్పాలి తప్ప గిరిజన శాఖ వారు డబ్బులు లేవంటే ఎలా? రహదారి సౌకర్యం లేక బ్రిడ్జి లేదని ప్రజలు చెబుతున్నారు. వెంటనే స్పందించి బ్రిడ్జికి ఒప్పుకుంటారా?

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: గౌరవ సభ్యులు ఫరూక్‌గారు చెప్పినట్లుగా బ్రిడ్జి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. దానిలో అనుమానం లేదు. రు.5.5 కోట్లు కావాలని పూర్తి వివరాలు తెప్పించాము. నాబార్డు నుండి వచ్చిన తరువాత సరైన శ్రద్ధ తీసుకుంటాము. 29 గ్రామాలకు అవసరమే. వారికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం మంజూరు చేయడానికి

ప్రయత్నం చేస్తుంది. వాస్తవం చెప్పాలంటే రోడ్సు అండ్ బిల్డింగ్స్ వారు దీనిని మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటాము. లక్ష్మణమూర్తిగారూ చనిపోయిన వారి వివరాలు లేవు. వారికి సంబందించిన ఎక్స్‌గ్రేషియా వివరాలు తరువాత తెలియచేస్తాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః అధ్యక్షా, ఈ సమాధానంతో మీరు శాటిస్ఫై అయ్యారా?

మిస్టర్ స్పీకర్ః వంతెన నిర్మాణం కొరకు నాబార్డుకు పంపుతామన్నారు.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః నిర్మాణం చేపడతామని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః దటీజ్ ది రిప్లై కూర్చోండి. Now, I would request the Minister for Finance and Legislative Affairs to move the motion.

SRI K. ROSAIAH : Sir, with your permission, I beg to move :

" That Rule-312 of the Assembly Rules be suspended to facilitate His Excellency the President of India to address the Member of the Andhra Pradesh Legislative Assembly in the Assembly Chamber at 12-15 PM on 14-7-2004."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That Rule-312 of the Assembly Rules be suspended to facilitate His Excellency the President of India to address the Member of the Andhra Pradesh Legislative Assembly in the Assembly Chamber at 12-15 PM on 14-7-2004."

The motion was adopted and Rule 312 was suspended.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **XXXI** (31) - పంచాయతీరాజ్
అభ్యర్థన నెం . **XVII** (17) - పురపాలన, పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం . **XXXII** (32) - గ్రామీణాభివృద్ధి
( ప్రతిపాదించబడినవి)

SRI J.C. DIWAKARA REDDY (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ) : Sir, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.1944,42,77,000/- under Demand No, XXXI (31) - Panchayat Raj"

SRI KONERU RANGA RAO (HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEPVELOPMENT) : Sir, with your permission, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1195,73,50,000/- under Demand No. XVII (17) - Municipal Administration and Urban Development."

SRI J.C. DIWAKARA REDDY (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ ON BEHALF OF HON'BLE MINISTER FOR RURAL DEVELOPMENT) : Sir, with your permission, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.743,07,66.000/- under Demand No. XXXII (32) - Rural Development."

MR. SPEAKER : All the Demands have been moved. Cut Motions Nos. 610 to 815 have deemed to have been moved.

మిస్టర్ స్పీకర్: మరల ఒకసారి సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు మన రాష్ట్రపతిగారి ప్రసంగం ఉంటుంది. అందరూ మీ సీట్లలో 12.00 గంటలకు కూర్చుని ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

The House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 10-16 AM to meet again at 8-30 AM on Thursday the 15th of July 2004)**